# మనం
## ఖమ్మం
## భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్



శనివారం | 25 | మార్చి | 2023 | పేజీలు : 14




# కంటి వెలుగు మన ఇంటికే వెలుగు

**– ప్రతి ఒక్కరికీ కంటి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలి**
**– సీఎం కేసీఆర్ ముందు చూపుతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు**
**– రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**ఖమ్మం, మార్చి 24 (మనం బ్యూరో)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 100 రోజుల పాటు చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, కంటి వెలుగు పథకం మన ఇంటికే వెలుగు లాంటిదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం కార్పోరేషన్ 15వ డివిజన్ అల్లిపురం రైతు వేదిక, 24వ డివిజన్ శాంతి నగర్ల లోని మిషన్ హాస్పిటల్ నందు ఎర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ తో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. మన ముఖ్యమంత్రివర్యులు ఎంతో ముందు చూపుతో తలపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేద్దామని ఆయన అన్నారు. రెండవ విడత కంటి వెలుగు ఖమ్మం ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్, కె.చంద్రశేఖర్రావు అధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించుకున్నామని గుర్తు చేశారు. గ్రామాల్లో కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు ముఖ్యమంత్రి ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే ఈ గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమం ఎంతో అద్భుతంగా విజయవంతం అయిందన్నారు. దాన్ని స్పూర్తిగా తీసుకుని, రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు కంటి చూపు పట్ల ఆశ్రద్ధ చేయకుండా ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకుని విజయవంతం చేయాలని అన్నారు. కంటి వెలుగు నిర్వహించేందుకు గ్రామంలో కావాల్సిన వసతులను స్థానిక ప్రజాప్రతినిధులు దగ్గరుండి ఆయా సౌకర్యాలు కల్పించి గ్రామంలో ఉన్న ప్రజలను కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరినీ 2లో...

# శ్రీరామనవమికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

**– జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ డాక్టర్ వినీత్ జి**
**– రామనవమి,పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు**



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 24 (మనం ప్రతినిధి)** : జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ డాక్టర్ వినీత్ జి నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వివిధ శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ ఈ నెల 30 న జరగబోయే శ్రీరామనవమికి వివిధ ప్రాంతాల నుండి భద్రాచలానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులు భద్రాచలం చేరుకోవడానికి ఉపయోగించే రహదారుల్లో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.బందోబస్తు ప్రకారం కేటాయించిన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది రోల్ క్లారిటీతో బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. అనంతరం పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు 2లో...

# దేశానికి దిక్సూచిగా తెలంగాణ

**– తెలంగాణపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమ ఎవరికీ లేదు**
**– ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే రాములు నాయక్**





**కారేపల్లి రూరల్, మార్చి24 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నిరంగాలలో దిక్సూచిలా పనిచేస్తుందని, తెలంగాణరాష్ట్రానిపై కేసిఆర్‌కు ఉన్న ప్రేమ ఎవరికీ లేదని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పేరుపల్లి గురమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో పేరుపల్లి, భాగ్యనగర్‌తండా, ఉసిరికాయలపల్లి, గుట్టకిందగుంపు, రావోజితండా, కొత్తతండా, మంగలితండా, మాధారం, పోలంపల్లి, గుంపెళ్ళగూడెం గ్రామ పంచాయతీలకు సంబంధించిన బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు ఓర్చి కేసిఆర్ రాష్ట్రాన్ని సాధిస్తే నేడు కాంగ్రెస్, బిజేపి నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి పసలేని విమర్శలతొ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వస్తున్నారన్నారు. వారందకిరి ప్రజలు బుద్ది చెప్పాలన్నారు. కేసిఆర్ తెలంగాణ తీసకుని రాకుంటే బిజేపి, కాంగ్రెస్ అధ్యక్షులకు ఆ పదవులు వచ్చేవా అని ప్రశ్నించారు. ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రకటించిన గ్రామపంచాయతీ అవార్డులలో తెలంగాణ రాష్ట్రానికి అత్యధికంగా వచ్చాయంటే రాష్ట్ర అభివృద్ధి ఏవిధంగా ఉందో బిజేపి శ్రేణులకు అర్దం కావడంలేదా అన్నారు. దేశ సంపదను కార్పోరట్లకు దోచిపెడుతూ ప్రశ్నిస్తే కేసులు పెడుతే ప్రజాస్వామ్యానికి అర్ధం మార్చారన్నారు. 65 సంవత్సరాల ఏ ప్రభుత్వ పాలనలో సాధ్యం కాని విధంగా నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెడుతూ, అంబేద్కర్ జయంతి రోజున 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడానికి సిద్దమౌతున్న కేసిఆర్‌ను చూసి కేంద్ర ప్రభుత్వ పెద్దలు బుద్ది తెచ్చుకుని పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలన్నారు. వచ్చే నెల 25వతేదీన వైరా జరిగే నియోజకవర్గ స్థాయి ఆత్మీయ 2లో...

# వైరా సభను జయప్రదం చేయండి

## – రాంమూర్తి నాయక్



**కారేపల్లి రూరల్, మార్చి24 (మనం న్యూస్) :** హాథ్ సే హాథ్ జోడో యాత్రకు మద్దతుగా తలపెట్టిన ఈ నెల 26వ తేదీలో వైరాలో జరిగే కాంగ్రెస్ సభను కార్యకర్తలు భారీగా హాజరై విజయవంతం చేయాలని వైరా నియోజకవర్గ నాయకులు ధారావత్ రాంమూర్తి నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మున్యాతండాలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాంమూర్తి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రజల అభివృద్ధి కాంక్షించి రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఇస్తే నేడు రాష్ట్రం కల్వకుంట్ల కుటంభ కబంద హస్తాలలో బందీ అయిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేని కేసిఆర్ తమ ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు సాధించారన్నారు. అభివృద్ధి ఘనం అని చెప్పుకుంటున్న ప్రభుత్వం మాటలకే పరిమైందని, ఆచరణలో మాత్రం శూన్యంగా కనిపిస్తుందన్నారు. సభ విజయవంతానికి ప్రచారం చేస్తున్న సమయంలో వైరా నియోజకవర్గంలో అనే చోట్ల గిరిజన ప్రజలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికి నీళ్ళు ఇస్తున్నామని చెపుతున్నా అనేక గిరిజన తండాలలో నీటి అవస్థలు మాత్రం తీరలేదన్నారు. వీటన్నింటికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వానిక గద్దెదించాలన్నారు. ఇటు కేంద్ర, ప్రభుత్వం సైతం ప్రజాస్వావ్యాన్ని పక్కనబెట్టి తమ సోంత అజెండాతో ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడం దేశ చరిత్రలో ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా నిలుస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై యుద్ధం వైరా నుండే మొదలౌతుందిని, ఈ యుద్ధంతో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త భాగస్వాములు కావాలన్నారు. ఈ సభకు తెలంగాణ ఇంచార్జ్ మాణిక్ ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి రేణుకా చౌదరి, నదీం జావీద్‌లతో పాటు రాష్ట్ర, జాతీయ నాయకులు హాజరు కానున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ముస్తఫా, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాంకుడోత్ గోపాల్ నాయక్, టిపిసిసి సభ్యులు ధారావత్ భద్రునాయక్, ఎంపిటిసి పార్వతి, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, నాయకులు బాలు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని వినతి

**ఔకారేపల్లి రూరల్, మార్చి24 (మనం న్యూస్) :** జాతీయ ఆరోగ్య కార్కక్రమాలు క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ అందరికి సేవలు అందిస్తున్న సెంకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం ఖమ్మం బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌రావు, వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్‌కు మండలంలొని సెకండ్ ఏఎన్ంలు వినతి పత్రం అందేశారు. సుమారు 15 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలో విధలు నిర్వహిస్తున్నామని, జీవో నెం.16లో చేర్చి రెగ్యులరైజ్ చేయాలని కోరారు. రాష్ట్రంలో పనిచేస్తున్న సెంకండ్ ఏఎన్ఎం అందరికి సమాన వేతనం వర్తింపచేయాలన్నారు. 5వేల రూపాయల రిస్క్ అలవెన్స్, కొవిడ్ వాక్సినేషన్ ప్రతి డోసుకు 15 రూపాయలు, కంటి వెలుగు కార్యక్రమానికి టిఏ, డిఏ లాంటి 16 డిమాండ్‌లతొ కూడిన వినతి పత్రాన్ని అందచేశారు.



ఈకార్యక్రమంలో విజయకుమారి, పుష్ప, నాగమణి, కోటమ్మ, లీలావతి, కృష్ణవేణి, కల్పన, అనిత, విజయలక్ష్మి, విజయకుమారి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర ఆలయంలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం



**సుజాతనగర్, మార్చి 24(మనం న్యూస్):** సుజాతనగర్ మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం ( శివాలయం ) లో శుక్రవారం సీసీ కెమెరాలు ప్రారంబించారు. ఆలయానికి 54,840 రూపాయల తో కొనుగోలు చేసినటువంటి సీసీటీవీ కెమెరాలను ఆలయ చైర్మన్ అన్నపురెడ్డి శ్యామ్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఆలయ డైరెక్టర్లు సుగ్గల రాధిక, చేతుల పరమయ్య, వేములపల్లి వెంకట్రావు, గడ్డం వీర రాజశేఖర్, భూక్య శోభన్, ఉబ్బనపల్లి ప్రసాద్, జనార్దన్ శర్మ పాల్గొన్నారు.

# మసీద్ అబివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా గౌసుద్దీన్



**కారేపల్లి, మార్చి24 (మనం న్యూస్) :**కారేపల్లి జామేమసీద్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఎస్‌కే గౌసుద్దీన్‌ను శుక్రవారం ఎన్నుకున్నారు. కారేపల్లిలోని మసీద్‌లో జరిగిన సమావేశంలో ఎకగ్రీవంగా గౌస్‌ను ఎన్నుకున్నట్లు గౌస్ తెలిపారు. కమిటీలో సభ్యులుగా ఎండి అంకూస్, ఎండి యాకూబ్, షేక్ యాకూబ్ పాషా, షేక్ జాకీర్, షేక్ షఫీ, షేక్ అబ్దుల్ మతీన్, షేక్ షబ్బీర్‌లను ఎన్నుకోగా, గౌరవ సలహాదారులుగా షేక్ శంషుద్దీన్, మహ్మద్ మహబూబ్‌పాషాలను ఎన్నుకున్నారు. ఈసందర్బంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మసీద్ అభివృద్ధికి ఇప్పటికే అనేక కార్యక్రమాలు నిర్వహించానని, రాబోయేకాలంలొ సైతం అందరికి సహకారంతొ మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు.

# 26 న ఉచిత మెడికల్ క్యాంపు

## :గడల శ్రీనివాసరావు

**సుజాతనగర్, మార్చి 24(మనం న్యూస్):** జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ప్రజా ఆరోగ్య డైరెక్టర్ గడల శ్రీనివాసరావు నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను విజయవంతం చేయాలని కోరారు. 26 వ తేదీ ఆదివారం నాడు సుజాతనగర్ మండల పరిషత్తు హైస్కూల్లో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించబడుతుందని ట్రస్ట్ చైర్మన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సుజాతనగర్ మండలంలోని వివిధ గ్రామ పంచాయితీల ప్రజలందరు హెల్త్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోని, ఉచిత కన్సల్టేషన్ ఉచితంగా మందులు అలాగే ఎవరికైనా మేజర్ సర్జరీలు అవసరం అయితే ఉచితంగా ఆ సర్జరీలు చేయిస్తామని తెలిపారు. కావున మండల ప్రజలు చుట్టుపక్కల గ్రామాల వారు ఈ మెగా హెల్త్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోగలరని డాక్టర్ జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ కోరారు.

# కంటి వెలుగు..

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీ అధికారులు, నేతలు ఇంటికెళ్లి ఈ కార్యక్రమం దగ్గరకు తీసుకు వెళ్లి పరీక్షలు చేయించాలన్నారు. ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్ళజోడు ఉచితంగా పంపిణీ, అలాగే అవసరం అయినా వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేస్తారని ఆయన తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని మనం అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికీ పరీక్ష జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు.దీర్ఘకాలంగా అల్లిపురం గ్రామంలో రైతులు ఎదుర్కొటున్న ఇనాం భూముల హక్కు సమస్యపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో పరిష్కారం లభించిందని, ఇనాం భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన రైతులకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓఆర్‌సీ) ద్వారా ఆయా భూమి మీద హక్కు కల్పించడం పట్ల మంత్రి వర్యులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ అల్లీపురం గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఇనాం భూములకు సంబంధించిన సమస్యను మన రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు ప్రత్యేక చొరవ తీసుకొని 60 మందికి (ఓఆర్‌సీ) ఇప్పించడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. రాష్ట్రంలో ఒ.ఆర్.సికి సంబంధించి ప్రక్రియ నిలుపుదల చేయడం జరిగిందని, మన జిల్లాలో ఉన్న సమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో రైతుల పక్షపాతిగా ఉండిమంత్రివర్యులు నేడు పట్టాలు అందించడం జరిగిందన్నారు. అల్లీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రానికి పరిధిలో ఉన్న వారందరు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగపర్చుకొని ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని కంటిచూపును కాపాడుకోవాలన్నారు. రీడింగ్, కుట్టుమిషన్, వెల్డింగ్ వర్క్స్ చేసే వారందరికి ఏదో చిన్న కంటి లోపం ఉంటుందని ఈ కార్యక్రమంలో పరీక్షలు చేయించుకొని నివారించుకోవాలని కలెక్టర్ కోరారు. రీడిరగ్, ప్రిస్కిప్షన్ కళ్లజోళ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 3 లక్షల మందికి కంటి పరీక్షలు చేసి కళ్ళ జోడ్లను అందిచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూధన్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దోరెపల్లి శ్వేత, రెవిన్యూ డివిజన్ అధికారి రవీంద్రనాథ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ మాలతీ, డాక్టర్ బాలకృష్ణ, కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరి కరుణ, వలరాజు,ఖమ్మం అర్బన్ తహసిల్దార్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమికి పటిష్టమైన

(మొదటి పేజీ తరువాయి)

కలిగించే విధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికంగా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని నిరంతరం సందర్శిస్తూ ఉండాలని,ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింతగా పెంచాలని కోరారు.ఫిబ్రవరి నెలలో వర్టికల్స్ వారీగా విధులలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రసంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ ఇ విజయ్ బాబు, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, డిఎస్పీలు రమణ మూర్తి, వెంకటేష్, రాఘవేంద్రరావు, రెహమాన్, నందీరామ్ తోపాటు జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సమ్మేళనానికి భారీగా తరలిరావాలన్నారు. అంతరం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మాళోత్ శకుంతలకిశోర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్ ధారావత్ మంగిలాల్, దిశ కమిటీ సభ్యులు బాణోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకుండోత్ నరేష్, యూత్ సెల్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భూక్యా రంగారావు, సర్పంచ్‌లు అజ్మీరా నాగేశ్వరరావు, గుగులోత్ సక్రు, పద్మ, అచ్చమ్మ, ఎట్టి రజని, నాయకులు ముత్యాల సత్యనారాయణ, అజ్మీరా వీరన్న, భాగం నాగేశ్వరరావు, ముత్యాల సత్యనారాయణ, అడపా పుల్లారావు, నర్సింగ్ శ్రీనివాస్‌రావు, భత్తుల శ్రీనివాస్‌రావు, ముత్యాల వెంకట అప్పారావు, గురమ్మతల్లి ఆలయ చైర్మన్ పుట్టా నాగేశ్వరరావు, మౌలాలీ పాల్గొన్నారు.

# విస్తృతంగా పర్యటించిన విజయబాయ్



**కారేపల్లి, మార్చి24 (మనం న్యూస్) :** వైరా నియెజకవర్గ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బాణోత్ విజయబాయ్ శుక్రవారం మండలంలొ విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని వ నా ధా రా ం, పే ర ు ప ల్లి , గుంపెళ్ళగూడెం, గ్రామాలలో పలు శుభకార్యాల్లో పాల్గొని ఆశీర్వదించారు. కాగా పేరుపల్లిలొ యువకులు విజయబాయ్‌కు ద్విచక్రవాహనాలతొ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలొజిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి, సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఎండి అనిఫ్, మల్లెల నాగేశ్వరరావు, భూక్యా మాన్‌సింగ్, ఆదెర్ల ఉపేందర్, లాకావత్ గోపినాథ్, బాణోత్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో... రైతన్న కుదేలు



**కల్లూరు, మార్చి 24 (మనం న్యూస్):** గత కొద్ది రోజులుగా పడుతున్న అకాల వర్షాల కారణంగా రైతన్నలకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. కష్టపడి పండించి పంటచేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యంతో పంట నేలపాలు అయింది. దీంతో దిగాలు పడి ఎదురు చూడడమే తప్ప, చేసేదేమి లేకపోయింది. వారం రోజుల్లో కోయాల్సిన పంట, నష్టపోవడంతో పెట్టిన పెట్టుబడి రాకపోగా అప్పుల పాలైయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. గత రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలో నష్టపోయిన పంటలను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పర్యటించి నష్టపోయిన పంటలకు ఎకరానికి పదివేల చొప్పున మంజూరు చేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మండలంలో పలు గ్రామాల్లో నష్టపోయిన రైతులు ఉన్నారని సమాచారం. యర్రబోయినపల్లిలో దొడ్డపునేని సర్వేశ్వరరావు అనే రైతు 5 ఎకరాలు వరి వేస్తే దాదాపు మూడు ఎకరాలు పైచిలుకు నేలరాలడంతో అయోమయంలో ఉన్నారు. పంట నష్ట సహాయం కోసం అగ్రికల్చర్ అధికారిణి సంప్రదించారు. రైతు సమస్య పై స్పందించిన వ్యవసాయ అధికారిణి క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని సాధ్యమైనంత వరకు రైతులకు న్యాయం చేస్తానని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు పంట నష్ట పరిహారం ఇప్పించాలని మండల ప్రజలు కోరుకున్నారు.

# ఎకరానికి రూ. 10 వేలు ఇవ్వడం హర్షణీయం

## – తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం, మార్చి 24 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల వడగళ్ల వానలతో పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటన చేసి జీవో విడుదల చేయడం పట్ల తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. కౌలు రైతులకు పరిహారం జివో కూడా విడుదల చేయడం హర్షణీయం అని అన్నారు. శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షాలు, వడగండ్ల వానతో రైతులు ఎక్కువగా అంటే ఎకరాకు ఏభై వేల రూపాయలు పైగా నష్టపోయారని అన్నారు. గతం కంటే రెండు రెట్లు నష్టపరిహారం పెంచాలని, అందులో కౌలు రైతులకు పరిహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామంగా రైతు సంఘం భావిస్తుందన్నారు. సాగర్ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందక ఎండిపోయిన మొక్కజొన్న, వరి పంటను కూడా పరిహారం జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, దుగ్గి కృష్ణ, శీలం పకీరమ్మ సహాయ కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, ఎస్కే మీరా తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలం నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం, మార్చి 24 (మనం బ్యూరో) :** భద్రాచలం నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 25న శనివారం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరగనుంది. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సమ్మేళనానికి భద్రాచలం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దయాకర్ రెడ్డి కోరారు.

# టీబి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

## – మున్సిపల్ చైర్‌పర్సన్ లత జయకర్





**మధిర, మార్చి 24 (మనం న్యూస్):** మండలంలో పిహెచ్సి దెందుకూరు వైద్యులు, పారా మెడికల్ బృందం సంయుక్తంగా ఏర్పాటు చేసిన టీబీ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతాజయాకర్, కమిషనర్ రమాదేవి, 17వ వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. టీబీకి విలువైన మందులు ఉచితంగా ఉన్నాయి అని 2025 నాటికీ టీబీని అంతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉన్నది అని ఆమె సూచించారు. సాయిబాబా కళ్యాణ మండపంలో టీబీ చిత్ర పటాన్ని ప్రజల అవగాహన నిమిత్తం ఆవిష్కరణ చేసినారు. అదే విధంగా అంబెడ్కర్ సెంటర్ లో డా. పృథ్వి మరియు పారా మెడికల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించడం జరిగింది. మధిర ప్రభుత్వం హాస్పిటల్ లో సీనియర్ వైద్యులు డా. కనకపూడి అనిల్ టీబీ గురించి మాట్లాడుతూ టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి ఆయన అన్నారు. రాయపట్నంలో కంటి వెలుగు డా. కనకపుడి సునీత ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ వారం, రెండు వారాలు మించి ఎడతెరిపి లేకుండా దగ్గు వస్తూనే వుంటే వెంటనే ఆశ కార్యకర్తలు ద్వారా తేమడా పట్టి పిహెచ్సి కీ పంపాలి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఐసిడిఎస్ సిబ్బంది ,డా. ప్రశాంత్, హెచ్ఎస్ సుబ్బలక్ష్మి, టీబీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాత, ఎఎన్ఎమ్ లు భారతి, విజయ కుమారి, విజయ, విజయలక్ష్మి ,వై లక్ష్మి, ఎఎన్ఎమ్ రాజేశ్వరి, అరుణ,డి లీలా, సునీలా, నాగమణి, పల్లె దవఖానా మహదేవపురం సిహెచ్ఒ ఐశ్వర్య ,బస్తి దావఖన మడుపల్లి భార్గవి, స్టాఫ్ నర్స్, మధిర 1ఎర్యా బస్తి దవఖాన డా. హేమలత ,ఎఎన్ఎమ్ భారతి, పిహెచ్సి స్టాఫ్ రజని సృజన అనూష ,ఫార్మా సిస్ట్ వీనిలా, మధిర టీబీ యూనిట్ సిబ్బంది, టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్ ,ల్యాబ్ సూపర్ వైజర్ శివ ,పిహెచ్ఎన్ పద్మావతి, హెచ్వి కౌసెల్య ,పిహెచ్ఎన్ జి రమాదేవి ,ఆశ ,ఐసిడిఎస్ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# బిటిపిఎస్ నుంచి సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ. 5 కోట్లు నిధులు మంజూరు

## – ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగా కాంతారావు



**మణుగూరు, మార్చి 24 (మనం న్యూస్) :** పినపాక నియోజకవర్గం లోని మణుగూరు మండలం లోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బి టి పి ఎస్) నుండి సి ఎస్ ఆర్ నిధుల నుండి సుమారు 5 కోట్ల రూపాయల నిధులు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరైనట్లు ప్రభుత్వ విప్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పేర్కొన్నారు, ఈ సందర్భంగా సైడ్ డ్రైనేజీలు నిర్మాణం, అంతర్గత నిర్మాణం, వంటి మరికొన్ని అభివృద్ధి పనులకు మరియు సిసి రోడ్లు, ఎలక్ట్రికల్ వర్క్స్, కమిటీ హాల్స్, విద్యుత్ పనులు, తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి నిధులు మంజూరు అయినట్లు అయిన తెలిపారు, పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని ఆయన అన్నారు, గ్రామీణ ప్రాంతాలకు సైతం రహదారుల సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు, ప్రతిపల్లె అభివృద్ధి లక్ష్యమని అన్నారు, అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసినందుకు సిఎండి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేషనల్ పంచాయతీ అవార్డ్స్ అందజేసిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, మార్చి 24 (మనం న్యూస్) :** దమ్మపేట రైతు వేదిక వద్ద నేషనల్ పంచాయతీ అవారడ్స్ 2021–22 సంవత్సరానికి మండలంలోని పలు గ్రామపంచాయతీల పనితీరులో అద్భుత ప్రదర్శన కనబరిచినందుకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆయా గ్రామ పంచాయతీలకు వచ్చిన ప్రశంసా పత్రాలను ఆ పంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శులకు అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అందజేశారు. ప్రశంసా పత్రం అందుకున్న గ్రామపంచాయతీ సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,పంచాయతీ రాజ్ ఈఈ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు,ఎంపీపీ సోయం ప్రసాద్,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, ఎంపీటీసీ అజయ్, కొయ్యల అచ్యుత్ రావు, టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, పానుగంటి చిట్టి బాబు,అబ్దుల్ జిన్నా,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్‌కు బిఆర్ఎస్ నాయకుల అభినందనలు





**మధిర, మార్చి 24 (మనం న్యూస్):** మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్గా ఎన్నికై శుక్రవారం బాధ్యతలు చేపట్టిన గుర్రం రామారావును బిఆర్ఎస్ నాయకులు సన్మానించి అభినందనలు తెలియజేశారు. అభినందించిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, రైతుబంధు కన్వీనర్ చావా వేణు బాబు, కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కన్వీనర్ కోన నరేందర్ రెడ్డి,మొండెం వెంకన్న, తదితరులు ఉన్నారు.

# మామిడి తోటలను పరిశీలించిన జెడ్పీటిసి



**మణుగూరు, మార్చి 24 (మనం న్యూస్) :** గాలి దుమారానికి మణుగూరు మండలంలోని కొండాయి గూడెం, తిర్లాపురం గ్రామాలలో మామిడి తోటలు దెబ్బతిన్నాయని, రైతులుఅధైర్యపడ వద్దని ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మణుగూరు జెడ్పిటిసి పోశం నర్సింహారావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పలు మామిడి తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముఖ్యంబాబు, మణుగూరు మండల సహాయ వ్యవసాయ అధికారి వీరేంద్రనాయుడు, మణుగూరు సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు,మణుగూరు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రామసహాయ వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ట్రైకార్ కింద సబ్సిడీతో యూనిట్ల మంజూరు

## – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మార్చి 24 (మనం బ్యూరో) :** ట్రైకార్ పథకం క్రింద మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, బ్యాంకర్లతో ట్రైకార్ యూనిట్ల గ్రౌండింగ్ పై భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రూ తో కలిసి, కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన యువత స్వయం ఉపాధికి, ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ట్రైకార్ క్రింద సబ్సిడీ తో యూనిట్ల మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక మద్దతు పథకం క్రింద 451 యూనిట్ల లక్ష్యం కాగా, 221 యూనిట్లు ఇప్పటి వరకు మంజూరు కాగా, ఎంపిడిఓ వద్ద 25, బ్యాంకర్ల వద్ద 28 ఉండగా, పరిపాలనా అనుమతుల కొరకు 198 యూనిట్లు సమర్పించినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ రవాణా ప్రణాళిక క్రింద 62 యూనిట్ల లక్ష్యం ఉండగా 55 యూనిట్లు మంజూరు చేశామన్నారు. 53 యూనిట్లకు సబ్సిడీ విడుదల చేయగా, ఇప్పటి వరకు 41 యూనిట్ల గ్రౌండింగ్ పూర్తయినట్లు ఆయన తెలిపారు. మిగులు యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రౌండింగ్ పూర్తయిన యూనిట్లకు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించాలన్నారు. లబ్ధిదారులు యూనిట్లను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, శిక8సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణా నాయక్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రామాలయ ప్రతిష్ట మహోత్సవం

## – ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



**పెనుబల్లి, మార్చి 24 (మనం న్యూస్) :** మండల పరిధిలోని ఎడ్ల బంజర గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం ప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఆలయ ధ్వజస్తంభంతో పాటుగా సీత, రామ, లక్ష్మణ సమేత హనుమంతుని విగ్రహాలతో పాటుగా బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజుల విగ్రహాల ప్రతిష్టను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గడచిన మూడు రోజుల పాటు వేద పండితులు యజ్ఞ యాగాదుల నడుమ శాస్త్రోక్తంగా ప్రతిష్టా మహోత్సవాలను జరిపించారు. గ్రామానికి చెందిన ఆడబిడ్డలు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్నారు. మహా అన్నదాన కార్యక్రమంలో పరిసర ప్రాంత ప్రజలు భక్తులు సుమారు 12 వేల మంది హాజరయ్యారు. దీంతో గ్రామం కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని ఆలయ నిర్మాణానికి రూ. 50 వేలు తన మిత్రుడు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తరుపున రూ.1 లక్ష విరాళంగా అందజేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆలయ నిర్మాణానికి రూ.50, 116 విరాళంగా అందజే సినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు సోమరాజు సీతారామారావు, జంపా వేణుబాబు, టివి రామారావు, గోపిశెట్టి సుబ్బారావు ఎడ్ల సుబ్బారావు లు తెలిపారు.

# పోక్సో కేసులో వ్యక్తికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 24 (మనం ప్రతినిధి) :** పోక్సో కేసులో వ్యక్తికి 20 సంవత్సరాల శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి(పోక్సో స్పెషల్ జడ్జి) ఎం. శ్యాం శ్రీ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి. దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికి చెందిన వివాహిత 2019 జనవరి 3న తన పెద్ద కూతురిని ఇంటి పక్కన ఉన్న వారింటికి బియ్యం కొరకు పంపించగా ఎంతసేపటికి తిరిగి రాకపోతే, తాను వెళ్లి కొలికిపోగు లక్ష్మీ ఇంటికి వెళ్లి చూడగా తలుపులు వేసి ఉన్నవి తలుపు కొట్టి లక్ష్మి అని పిలువగా లక్ష్మి భర్త ప్రసాద్ కంగారు కంగారుగా వచ్చి తలుపు తీయగా తన కూతురు తన మాట వినీ ఏడుస్తూ బయటికి వచ్చినది. తన కూతురు ప్యాంటు నేలపై ఉన్నది. వెంటనే నా కూతుర్ని తీసుకొని వెళ్లి తన భర్తకు చెప్పి దమ్మపేట పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి ఏఎస్ఐ షేక్ సర్దార్ ఎఫైర్ నమోదు చేసుకున్నారు. అప్పటి పాల్వంచ డిఎస్పి జి మధుసూదన్ రావు కేసు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. పదిమంది సాక్షుల విచారణ అనంతరము కొలికిపోగు ప్రసాదుకు 20 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు 20వేల రూపాయల జరిమానా విధించారు మరియు మైనర్ బాలికకు ఐదు లక్షల నష్టపరిహారం కొలికిపోగు ప్రసాదు చెల్లించాలని తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. హరిగోపాల్ దమ్మపేట నుండి కోర్టు పిసి మొహమ్మద్ ఫరూకిమున్న సహకరించారు.

# ట్యాంక్ బండ్, సమీకృత మార్కెట్ ప్రారంభోత్సవం

## సీఎం కేసీఆర్ మంజూరు చేసిన 30 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## – మధిరకు రానున్న రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్







**మధిర టౌన్, మార్చ్ 24 ( మనం న్యూస్):** అనతి కాలంలోనే జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు సహకారంతో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్ ఆధ్వర్యంలో పాలకమండలి సమన్వయంతో మధిర రూపు రేఖలను మార్చిన ఘనత వీరందరికీ దక్కుతుందని మధిర మున్సిపాలిటీ ప్రజలు అంటున్నారు. ప్రతికూల పరిస్థితులను అనుకూల పరిస్థితులు గా మారుస్తూ అభివృద్ధిలో భాగమైన నిర్మాణ పనులను తమ అనుభవముతో ట్యాంక్ బండ్ సమీకృత మార్కెట్ నిర్మాణాలను కాంట్రాక్టర్లు మల్లాది వాసు కరివేద సుధాకర్ ఎంతో నైపుణ్యతతో నిర్మాణాలను చేపట్టారు. మధిర చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయేందుకు మధిర ట్యాంక్బండ్ మధిర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణము నింపుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఉన్న తక్కువ స్థలంలోనే ఎంతో అందంగా చరవేగంగా సమీకృత మార్కెట్ నిర్మించడం రాష్ట్రంలోని రెండవదిగా ఉండటం విశేషం అని పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధిలోని భాగమైన ట్యాంక్బండ్ సమీకృత మార్కెట్ నిర్మాణాల ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఎంపీ నామ నాగేశ్వరరావు , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు నేడు ప్రారంభించబోతున్నారు. మధిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుతో కలసి పట్టణంలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల చేయనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలియజేశారు.

**ఈ కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్**

మధ్యాహ్నం 3:00 గంటలకు మండల పరిధిలోని ఆత్కూరు సెంటర్ నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై మధ్యాహ్నం 3:15 గంటలకు రూ. 5.70 కోట్ల రూపాయల తో నిర్మించిన ట్యాంక్ బండ్ ప్రారంభోత్సవం

,మధ్యాహ్నం 3:30 గంటలకు రూ. 4.50 కోట్ల రూపాయల తో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభం,మధ్యాహ్నం 3:45 గంటలకు మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసిన రూ.30 కోట్ల రూపాయల తో చేపట్టబోయే పనులకు శంకుస్థాపన చేయనున్నారు. తదనంతరం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న టివియం హైస్కూల్ గ్రౌండ్ లో భారీ సభ కార్యక్రమం ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు. మధిర అభివృద్ధిలో తమ పేరు స్థిరస్థాయిగా నిలిచిపోయే విధంగా తమ హయాంలో అభివృద్ధి చెందడానికి సహకరించిన లింగాల కమల్ రాజు కి, ముఖ్యమంత్రి కెసిఆర్ కు, ప్రతినిధులకు, అధికారులకు, ప్రజలకు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోకలతా జయకర్ మరియు వారి పాలకవర్గం కృతజ్ఞతలను తెలియజేశారు.

# ఉత్తమ పనితీరు కనబరిచిన పంచాయతీలకు అవార్డులు



**ములకలపల్లి, మార్చి 24 (మనం న్యూస్) :** జాతీయ పంచాయతీ దివస్ పురస్కరించుకొని నేషనల్ పంచాయతీ అవార్డ్స్-2023 సెలబ్రేషన్స్ లో భాగంగా వివిధ విభాగాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన పంచాయతీలకు అవార్డులను అందజేశారు.శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్ సీఈవో విద్యాలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.2021-2022 సం,, గాను మండలంలోని 20 పంచాయతీలు కనబరిచిన పనితీరు ఆధారంగా ముఖ్యంగా తొమ్మిది విభాగాలలో ఈ అవార్డులను అందజేశారు.పేదరికంలేని మెరుగైన జీవనము గడుపుతున్న పంచాయతీ, ఆరోగ్య పంచాయతీ, బాలల స్నేహపూర్వక పంచాయతీ, నీటి సమృద్ధి గల పంచాయతీ, పచ్చదనం-పరిశుభ్రత గల పంచాయతీ,స్వయం సమృద్ధిగల పంచాయతీ,సామాజిక భద్రత గల పంచాయతీ,సుపరిపాలన పంచాయతీ,మహిళలతో స్నేహపూర్వక పంచాయతీ మొదలైన విభాగాలలో అవార్డులను,ప్రశంసా పత్రాలను ఆయా పంచాయతీల సర్పంచులు, సెక్రటరీలకు ప్రదానం చేశారు. పూసుగూడెం పంచాయతీ నాలుగు విభాగాలలో మొదటి బహుమతి పొంది అగ్రస్థానంలో నిలిచింది. ఈ ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీ సిఈఓ విద్యాలత మాట్లాడుతూ .. ములకలపల్లి మండల ప్రజలు అన్నిరకాలుగా చైతన్య వంతులని అధికారులతో అన్ని రకాలుగా సహకరించే తత్వం ఉన్నవాళ్ళని కొనియాడారు. ఇది అధికారుల ,ప్రజాప్రతినిధుల,పారిశుధ్య కార్మికుల సమిష్టి కృషి ఫలితం అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీఓ చిన నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ఒకప్పుడు మండలానికి ఒకరిద్దరు పంచాయతీ సెక్రెటరీలు మాత్రమే ఉండేవారని దాని మూలంగా పరిపాలన కష్టంగా ఉండేదని అన్నారు. ఈ ప్రభుత్వంలో పరిపాలనా వికేంద్రీకరణ జరగడం, అధికారుల సంఖ్య గణనీయంగా పెరగడం మూలంగానే మెరుగైన ఫలితాలు వస్తున్నా యన్నారు. ఎంపీఓ లక్ష్మయ్య మాట్లాడుతూ.. ఈ రోజు అవార్డులు రావడానికి సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు మరియు మల్టి పర్పస్ వర్కర్లదే ముఖ్య పాత్రని అన్నారు. వీరి సమిష్టి కృషి వలనే ఈరోజు అవార్డులు వస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్ల నాగమణి, జడ్పీటీసీ సున్నం నాగమణి,వైస్ ఎంపీపీ పుల్లారావు, అన్ని పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు,సెక్రెటరీలు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన సెర్ప్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ



**ఖమ్మం, మార్చి 24 (మనం బ్యూరో) :** ఖమ్మం జిల్లా సెర్ఫ్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ శుక్రవారం ఐడిఓసి లోని కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించింది. రాష్ట్ర ప్రభుత్వం 20 సంవత్సరాలుగా పని చేస్తున్న సెర్ప్ కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనస్కేలు వర్తింపజేస్తూ మార్చి 18 న ఉత్తర్వులు జారీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని సంతోషాన్ని జాయింట్ యాక్షన్ కమిటీ కలెక్టర్ తో పంచుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ, మరింత బాధ్యతగా, మెరుగ్గా పనిచేసి శాఖకు మంచిపేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో విద్యాచందన, ఏపీడి జయశ్రీ, డిపిఎం రేవతి, దర్గయ్య, సెర్ప్ యూనియన్ల అధ్యక్షులు జి. చిన్న వెంకటేశ్వర్లు, నరేందర్ రెడ్డి, సుభద్ర, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తిరుమల రావు, పుల్లారావు, హరికృష్ణ, భాస్కర్, లక్ష్మణ్ రావు, పెద్దపాక వెంకటేశ్వర్లు, మోహన్, వెంకట రామారావు, రాయల శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై వేటు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు : కాంగ్రెస్

## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**ఎర్రుపాలెం, మార్చి 24 (మనం న్యూస్) :** రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి బహిష్కరణ వేటు వేయడం ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా భావిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ బహిష్కరణ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం పైన జరుగుతున్న కుట్రగా చూడాలన్నారు. రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు పెట్టి సూరత్ కోర్టులో శిక్ష వేయించి న్యాయవ్యవస్థను పక్కదారి పట్టించిన బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఈ దాడిని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. రాహుల్ గాంధీ వెన్నంటి కోట్లాదిమంది ప్రజలు ఉన్నారని మోడీ సర్కార్ గ్రహించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాస రెడ్డి,పిసిసి సభ్యులు శీలం ప్రతాప రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఏ వి కృష్ణారావు,కడియం శ్రీను,యెన్నం పిచ్చిరెడ్డి సర్పంచ్ లు ఎమ్ మోహనరావు,బి వెంకటరెడ్డి,ఎర్రి వెంకటరావు,కోట వజ్రమ్మ,వి పద్మ,షేక్ ఇస్మాయిల్,షేక్ జానీ భాషా,దేవరకొండ శ్రీను, గుడేటి బాబు,కే వెంకట నరసయ్య,భానావత్ శ్రీను, సూరంశెట్టి రాజేష్, డి ఏడుకొండలు, డి యేసు, డి సుధాకర్,ఎన్ జమలయ్య,ఎం సాంబయ్య,కే కృష్ణయ్య,వి బాబు తదతరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్పూర్తిని కొనసాగిద్దాం

## – పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు



**ఇల్లందు, మార్చి 24 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం పోలవరం గ్రామంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి వై ఎల్ నాయకులు కాంపాటి పృధ్వీ అజయ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్గురు సుగుదేవుల 92వ వర్ధంతిని పురస్కరించుకొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిలువెల్లా అస్వాప్నికత నింపుకొని అతి చిన్న వయసులో దేశం కోసం పరితపించి దేశం నలుమూలలలో పోరాట జ్వాలను రగిలించిన భగత్ సింగ్,రాజగురు,సుఖదేవుల తెగువ సాహస పోరాటాలను కొనసాగించాలని పి డి యస్ యూ -పిలలలలవైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ, వాంకుడోత్ అజయ్ పేర్కొన్నారు. దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో విద్యార్థి యువకులు ముందు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వైఎల్ జిల్లా నాయకులు యనగంటి గణేష్, బండారి సత్యం, దారావత్ దేవా, ఇస్లావత్ కోటేష్ ,శ్రీ రాం కోటయ్య,పి డి యస్ యూ డివిజన్ అధ్యక్షులు యనగంటి వంశవర్ధన్, శ్రీరాం వీరన్న మేడం రాంబాబు,ఎస్కే జానీ,బండి సత్యనారాయణ,బండి నవీన్,బండి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సభా ప్రాంగణాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**వైరా, మార్చి 24 (మనం న్యూస్) :** ఈనెల 26వ తారీకు ఆదివారం నిర్వహించే హాత్ సే హాథ్ జోడ యాత్ర అనంతరం తల్లాడ రోడ్ లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ ప్రాంగణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ ు ర ు వా ర ం పరిశీలించారు. నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, కట్ల రంగారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ లు సభా వేదిక ఇతర ఏర్పాట్లు గూర్చి చర్చించారు. నున్నా రామకృష్ణ, కట్ల సంతోష్, పోటు లెనిన్, భూక్య శివకుమార్, ధరావత్ బాబు, పొట్టపల్లి వెంకటేశ్వర్లు, రేచర్ల రాముడు, వైరా మత్స్య శాఖ సొసైటీ డైరెక్టర్. గుడిమల్ల రత్తయ్య, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి పాణ్యం భాస్కర్, ఐ ఎన్ టి సి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ. వీరబాబు, ఎస్కే మోషిన్, బండ్ల కృష్ణ, తదితర నాయకులు పరిశీలించిన వారిలో ఉన్నారు.

# టిఎస్ పిఎస్సీ చైర్మన్ ను తొలగించాలి

## – బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని)

## – ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేపట్టాలి

## – టిఎస్ పిఎస్సీ కమిటీని రద్దు చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 24 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో గ్రూప్ వన్ మరియు ఇతర పోటీ పరీక్షల ప్రశ్నాపత్రం లీకేజీ విషయంలో సిట్టింగ్ జడ్జి చేత విచారణ చేపట్టాలని, టిఎస్ పిఎస్సీ చైర్మన్ ని తొలగించి సదరు కమిటీని రద్దు చేయాలని నిరసిస్తూ ఈరోజు బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్ పార్క్ ఎదురుగా భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు ఎంతో కష్టపడి ఎంతోమంది విద్యార్థుల త్యాగఫలంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, ఈనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం గద్దెనెక్కి తొమ్మిదేళ్లు గడిచినప్పటికీ, ఏ ఒక్క విద్యార్థికి ఉద్యోగాలు రాక గోసపడుతున్న తరుణంలో, గద్దెనెక్కే దాకా కెసిఆర్ ఇంటికొక ఉద్యోగం ఇస్తానని వాగ్దానం చేసిన మాటలు ఏమైయ్యాయని, ఈరోజు ప్రభుత్వం విద్యార్థుల బతుకులుతో చెలగాటం ఆడుతున్న కెసిఆర్ గద్దె దిగే వరకు బిజెపి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ప్రశ్నాపత్రం లీకేజీ వల్ల నష్టపోయిన విద్యార్థులకు లక్ష రూపాయల వరకు అందజేయాలని లేనియెడల విద్యార్థుల తరపున బిజెపి వారికి మద్దతుగా పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరావు గౌడ్, ఆదివాసి నిరుద్యోగ జేఏసీ నాయకులు సతీష్, కిరణ్, అనిల్ కుమార్, బానోత్ గణేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అగర్వాల్, బిజెపి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, పి రవీందర్, నరేంద్రబాబు, బాలగోని గోపికృష్ణ గౌడ్, ఓబీసీ నాయకులు మాధవ్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షుడు రవి గౌడ్, ఓబిసి జిల్లా కార్యదర్శి జతంగి కృష్ణ, మీద్దే రాఘవ గౌడ్ ,రంజిత్, హత్తి రామ్, టీజీకే నాయకులు మోహన్ రావు గౌడ్ , గాంధీ , సుద్దాల శంకర్, చంద్రమౌళి, బీజేవైఎం నాయకులు ప్రదీప్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మురళి, హరిహరన్, రజిత కోరి, ఓబిసి నాయకులు ఉబ్బనపల్లి వినీల్ కుమార్, వెంకటేష్, స్వప్న, సుజాత, వరలక్ష్మి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లికి నేడు రానున్న జనచైతన్య యాత్ర

## – అపూర్వ స్వాగతం పలికేందుకు సర్వం సిద్ధం

## –ఎర్రటి తోరణాలు, జెండాలతో ఎరుపెక్కిన నేలకొండపల్లి



**నేలకొండపల్లి, మార్చి 24 (మనం న్యూస్) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సారధ్యంలో కొనసాగుతున్న జన చైతన్య యాత్ర నేడు ఉదయం 9 గంటలకు నేలకొండపల్లికి చేరుకోనుంది. జన చైతన్య యాత్రను జయప్రదం కోరుతూ గత కొద్ది రోజులుగా మండల వ్యాప్తంగా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ, వాల్ పోస్టర్లు, మైకు ప్రచారం, ఇంటింటికి సిపిఎం పేరుతో విస్తృత ప్రచారం నిర్వహించారు. జన చైతన్య యాత్రల ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు మండల నాయకత్వం తెలిపింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇప్పటికే సామాన్య మద్దతు ప్రజలపై డీజిల్, పెట్రోలు, వంటగ్యాస్, ఇతర నిత్యావసర సరుకులు ధరలను విపరీతంగా పెంచడంతో ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. దేశమునుగడకు ఆయువు పట్టుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు బిజెపి ప్రభుత్వం కారు చౌకగా కట్టబెడుతుండడం, వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 76 వేల కోట్ల రూపాయల నిధుల కోత విధించడమే ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. చివరకు రెక్కాడితే గాని డొక్కాడని ఉపాధి కూలీలకు ఆసరాగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సైతం నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్లో నిధులు తగ్గించడంపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసేలా, రాజ్యాంగాన్ని రద్దుచేసి మన ధర్మ శాస్త్రాన్ని అమలు చేసేలా అనాగరిక చర్యలకు పాల్పడే విషయాలపై సిపిఎం ఆధ్వర్యంలో కొనసాగుతున్న జన చైతన్య యాత్రలు ప్రజలను చైతన్యవంతం చేస్తుండడంతో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. పేదల పాలిట శాపంగా మారిన బిజెపి అసమర్ధ విధానాలను ఎండగడుతూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్న జనచైతన్య యాత్ర నేడు ఉదయం 9 గంటలకు మండల కేంద్రానికి చేరుకుంటుండడంతో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎర్రటి తోరణాలు, ఫ్లెక్సీలు, జెండాలతో అలంకరించారు. జన చైతన్య యాత్రను జయప్రదం చేసేందుకు, ఘనంగా స్వాగతం పలికేందుకు మహిళలు, రైతులు, కూలీలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానీకం పెద్ద ఎత్తున తరలి వచ్చేందుకు ఏర్పాట్లు చేశారు.

# ఎమ్మెల్యే మెచ్చాను సత్కరించిన వార్డు మెంబర్లు



**దమ్మపేట, మార్చి 24 (మనం న్యూస్) :** దమ్మపేటకు రూ. 5 కోట్ల తో సెంట్రల్ లైటింగ్ మరియు కోర్టు మంజూరు చేయించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుని శాలువాతో సత్కరించిన వర్డ్ మెంబర్ లు జ్యోతి,యార్లగడ్డ శ్రీను,గ్రామస్థులు వెంకట్,నాగు,తదితరులు. సత్కరించడం జరిగిందిఅనంతరం ఇరువురు వారి వార్డులలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దమ్మపేట లో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చొరవతో అనేక అభివృద్ది పనులు జరిగాయని.కోట్ల రూపాయలతో అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టడం పట్టణ ప్రజల కష్టాలను తీర్చడం చాలా సంతోషంగా ఉందని.ఇప్పటికే వెనకబడి ఉన్న నియోజకవర్గాన్ని ఒకొక్క సమస్యను పరిష్కరిస్తూ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరిపాలన చేస్తున్నారని..80% పట్టణంలో అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి అయిందని మిగిలినవి కూడా త్వరలో పూర్తి చేస్తారని అన్నారు.

## అష్టగుర్తిలో హత్ సే హా థ్ జోడోయాత్ర ..



**వైరా, మార్చి 24 (మనం న్యూస్) :** వైరా మండల పరిధిలో అష్టగుర్తి గ్రామంలో శుక్రవారం సాయంత్రం వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ధరావత్ రామ్మూర్తి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాథ్ జోదయాత్ర కార్యక్రమం నిర్వహించారు .. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని తద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు 500 కే గ్యాస్ బండను, ఐదు లక్షలు గృహ నిర్మాణం కోసం, ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, లాంటి తదితర కార్యక్రమాలు అమలు కోసం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని రామ్మూర్తి నాయక్ పిలుపునిచ్చారు అదేవిధంగా ఈనెల 26వ తేదీన నిర్వహించే ఆత్ సే హాథ్ జోడయాత్ర లో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ లు మాణిక్యరావుఠాక్రే, రోహిత్ చౌదరి, నదీమ్ జావేద్, రేణుక చౌదరి లు పాల్గొంటారని అనంతరం తల్లాడ రోడ్లో నిర్వహించే బహిరంగ సభ నో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుకట్ల సంతోష్, బలగాని నరసింహారావు అష్టగుర్తిగ్రామపంచాయతీ ఉపసర్పంచ్ గుమ్మ వెంకటేశ్వర్లు, ఎస్కే నబీ సాహెబ్, మాజీ ఉపసర్పంచ్ బలగాని మైసయ్య, గుమ్మ నాగేశ్వరరావు, చిత్తారి వీరభద్రం, ఆరేపల్లి శ్రీను, వెంపటి నాగేశ్వరరావు, గాలి రాజీవ్ గాంధీ, నిమ్మ తోట రమేష్, చిర్రా నరసింహారావు, ఆరేపల్లి చంద్రయ్య, జుజ్జురి గోపి, చిర్ర రాధాకృష్ణ, చింతల నరసింహారావు, జుజ్జురి సీతారామయ్య, బలగాని కృష్ణయ్య, ఈ జోడోయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంత చేయండిః సిడిపిఓ



**కరకగూడెం మార్చి 24 (మనం న్యూస్):** పోషన్ పక్వాడ కార్యక్రమం విజయవంతం చేయాలని సిడిపిఓ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. పోశం పక్వాడ కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. కరకగూడెం అంగన్వాడి కేంద్రంలో సామూహిక సీమంతాలు, అన్న ప్రసన్న వేడుకలు నిర్వహించామని, తల్లులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించామని ఆమె తెలిపారు. పోశం పక్వాడ కార్యక్రమం ఈనెల 20 ప్రారంభమై ఏప్రిల్ నాలుగో తారీఖున ముగుస్తుందని ప్రతి అంగన్వాడి కేంద్రాలు బాలింతలకు పిల్ల తల్లులకు, పోషకాలు వాటి అవశ్యకత పై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ భద్రమ్మ, పోషణ్ అభియాన్ నాగేశ్వరరావు, కేజీబీవీ, ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, నాగరత్నం, పద్మ, మంగ వేణి పుష్పలత, ప్రభావతి, రమణ సుమలత, భవాని, పద్మ పాల్గొన్నారు.

## అడవిని, అడవి బిడ్డలను, భద్రాచలాన్ని భద్రంగా కాపాడుకుందాం

### తెలంగాణ ప్రజాతంత్రవాదుల సదస్సు లో వక్తలు




**భద్రాచలం, మార్చి 24( మనం న్యూస్ ) :** భద్రాచల రాముడికి గుడికట్టిన రామదాసును నాటి పాలకులు జైలుకు పంపితే, ఆ గుడిలో కొలువుదీరిన శ్రీరాముడిని నేటి పాలకులు తిరిగి వన వాసానికి పంపిస్తున్నారని భద్రాచలం లో శుక్రవారం జరిగిన ప్రజా తంత్ర వాదుల సదస్సులో పాల్గొన్న వ్యక్తులు పేర్కొన్నారు. పోలవరం సాకుతో అడవిని, అడవి బిడ్డలను, భద్రాచలాన్ని ఆగం చేస్తున్నారని, తెలంగాణ నుంచి బలవంతంగా ఏడు మండలాలు ఆంధ్రలో విలీనం చేసి తీరని అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వం 220 గ్రామాలను నిండా ముంచుతుందని అన్నారు. కేంద్ర నిధులు, జలకమిషన్ అనుమతులతో నిబంధనలకు విరుద్ధంగా పోలవంర ఎత్తు పెంచుతూ లక్షల మందిని నిర్వాసితులను చేస్తున్నారని, అందుకే ప్రత్యేక చట్టం తీసుకొచ్చి తెలంగాణ గ్రామాలను ఆంధ్రాలో కలిపిందనీ పేర్కొన్నారు. తిలా పాపం తలా పిడికెడు అన్నట్టు ఏడు మండలాలను ముంచడంలో అన్ని పార్టీలు కలిసే ఉన్నాయని, జై శ్రీరామ్ అనేవారు రాముడి గుడిని ఎలా ముంచుతారని ప్రశ్నించారు. ఆదివాసుల బతుకులను ఎలా నాశనం చేస్తారని, తెలంగాణ, ఆంధ్రా ప్రజల అభివృద్ధి నిరోదక ప్రాజెక్టును ఏ ఒక్క పార్టీ కూడా ఎందుకు ప్రశ్నించడం లేదని ప్రశ్నించారు. మన భద్రచలాన్ని, మన శ్రీరాముడిని నిండా ముంచుతున్న ప్రాజెక్టు గురించి అందరం కలిసి చర్చించాల్సిన అవశ్యకత ఉందని పేర్కొంటూ తాము ఆదివాసులను కాపాడటానికి తరచూ ఈ ప్రాంతానికి వస్తామని పేర్కొన్నారు. ఈ సదస్సులో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది పి. నిరూప్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, తెలంగాణ సోషల్ మీడియా ఫోరం అధ్యక్షులు కరుణాకర్ దేశాయి, టీజేఎస్ఎస్ అధ్యక్షులు అనంచిన్ని వెకటేశ్వరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మున్సిపల్ బడ్జెట్ ఆమోదం




**కొత్తగూడెం, మార్చి 24 (మనం ప్రతినిధి) :** పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అద్యక్షతన, కొత్తగూడెం మున్సిపల్ బడ్జెట్ 2023 2024 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ అంచనాలు 2022–2023 ఆర్థిక సంవత్సరపు సవరించిన బడ్జెట్ అంచనాల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ బడ్జెట్ సమావేశానికి కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు . ఈ సమావేశంలో ముందుగా వివిధ అభివృద్ధి పనుల కోసం కొత్తగూడెం మున్సిపాలిటి కి రూ.115.00 కోట్లు తెచ్చిన సందర్భంగా శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు ని కౌన్సిల్ సభ్యులు గజమాల తో సత్కరించారు. ఈ సమావేశములో మున్సిపల్ బడ్జెట్ పై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. తెలంగాణ పురపాలక సంఘముల చట్టం – 2019, సెక్షన్ – 107 సెక్షన్ 108 ప్రకారం పురపాలక సంఘ ఆదాయము నుండి జీతాలు, పొరుగు సేవల ఉద్యోగాల జీతాలు, పారిశుధ్య నిర్వహణ,కరెంటు బిల్లులు, రుణ వాయిదాల చెల్లింపులు 10% నిదులను పురపాలక సంఘం సొంత14వ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి) హరితహారం 10 శాతం పనులను కేటాయించారు. అదే విధంగా తప్పనిసరి పద్దులకు కేటాయింపులు పోను మిగిలిన పురపాలక సంఘ సొంత నిధుల నుంచి 1/3 వంతు నిధులను పురపాలక సంఘంలో విలీనమైనప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రజలు నివసించే ప్రాంతాలు, మైనారిటీ ప్రజలు నివసించే ప్రాంతాలలో మురికి వాడల ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్ లోకేటాయింపులు చేశారు. తదుపరి మిగిలిన పురపాలక సంఘ నిధులను పార్కులు,వైకుంఠధామల అభివృద్ధి, ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం, సమీకృత సమతల అభివృద్ధి, జంతువధశాలల నిర్మాణం, శాస్త్రీయ పద్ధతిలో డంపింగ్ యార్డుల నిర్వహణ, వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు కేటాయింపులు చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు,మున్సిపల్ కమీషనర్ జి. రఘు , మున్సిపల్ డిఇ టి నవీన్ కుమార్ , మున్సిపల్ మేనేజర్ యల్.వి.సత్యనారాయణ , అకౌంటెంట్ వై సుజాత , టిపియస్ బి.ప్రభాకర్ ,టి ఓ.డి. రాము , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గం

### టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ



**పాల్వంచ టౌన్ మార్చి 24(మనం న్యూస్) :** రాహుల్ గాంధీ పై అనర్హత వేటు దుర్మార్గమైన చర్యను నిరసిస్తూ పాల్వంచ పట్టణం అంబేద్కర్ సెంటర్ లో టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ మోడీ నియంతృత్వ పాలనకు ఈ ఘటన నిదర్శనం అని, రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అని,మోడీ భావ ప్రకటన హక్కును కాలరాస్తున్నడని,రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ను చూసి మోడీ కి భయం పట్టుకుందని,అందుకే ఇంతటి నీచమైన చర్యకు పాల్పడ్డారని,గతంలో ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి సోనియాగాంధీ,రాహుల్ గాంధీ కుటుంభం మీద చేసిన వాక్యాలు మోడీ కి గుర్తుకు రాలేదా అని, ఇలా అనర్హత వేటు వేసుకుంటూ పోతే ముందుగా బీజేపీ వారిపైన వేయాల్సి వస్తుందన్నారు.భారత్ జోడో ద్వారా ప్రజల్లో రాహుల్ గాంధీకి వస్తున్న ప్రజాదారణ చూసి,యాత్ర లో ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను పార్లమెంట్లో రాహుల్ గాంధీ మోడీని ఎండకడతారని భావించి ఇటువంటి హేయమైన చర్య పాల్పడ్డారని ద్వజమెత్తారు.రాహుల్ గాంధీ మోడీ అదాని చీకటి ఒప్పందం పై మాట్లాడి పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేయడం మోడీకి కంటిమీద కునుకు లేకుండా చేశాయని,రాజకీయ ప్రసంగాలపై కేసులు పెట్టి అనర్హత వేటు వేయడం సరియైనది కాదని అన్నారు.దేశంలో అనేకమంది ప్రజాప్రతినిధులు అసభ్యపదజాలంతో మాట్లాడుతున్నారని,వారందరి పై అనర్హత వేటు వేసే దమ్ము బీజేపీకి ఉందా అని ప్రశ్నించారు.ఈ విషయం పై న్యాయపరంగా పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, ఓబిసి పట్టణ అధ్యక్షుడు ఐఎన్టియుసి జలీల్,మైనారిటీ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె చాంద్ పాషా, సీనియర్ నాయకులు పైడిపల్లి మనోహర రావు,కొండం వెంకన్న గౌడ్, రాము నాయక్,చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వరరావు,ఎస్.కె షఫీ,భాను తేజ,అనిల్, శెట్టిపల్లి వెంకట్,ఏలూరి రాజేష్,సూర్య కిరణ్ తదితులు పాల్గొన్నారు.

## రాహుల్ పట్ల బిజెపిది అనైతిక అప్రజాస్వామిక చర్య

### రావులపల్లి రాంప్రసాద్



**భద్రాచల, మార్చి 24 (మనం న్యూస్):** సూరత్ కోర్టు తీర్పును సాకుగా చూపి రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం అనైతికఅప్రజాస్వామిక చర్య అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ రావులపల్లి రాంప్రసాద్ తెలిపారు. బిజెపి రాహుల్ పట్ల వ్యవహరించిన తీరును సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయన్నారు. న్యాయస్థానాలు తీర్పుల విషయంలో గతంలో అనేక ఘటనలు జరిగాయని కానీ తీర్పు వచ్చిన 24 గంటల్లోనే పార్లమెంటరీ వ్యవస్థ ఇటువంటి నిర్ణయం తీసుకోవడం రాజకీయ కక్ష సాధింపేనని పతెలిపారు. కింది స్థాయి న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతోనే రాహుల్ దోషిగా నిర్ధారించలేమని న్యాయ స్థానం సైతం నెల రోజులు అవకాశం ఇచ్చి మరో కోర్టులో అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తే పార్లమెంటు కార్యనిర్వాహక వర్గం దీనిని ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ లేదా ఇతర ప్రతిపక్ష నేతలు పార్లమెంటులో తమకు ఎదురుగా ఉండరాదని మోడీ భావిస్తున్నారని మోడీ తనకు తానుగా నియంతగా ఊహించుకుంటున్నారని ఆరోపించారు. దేశంలోని ప్రజాస్వామిక వాదులు దీనిని ఖండించాలని ప్రజాస్వామిక పరిరక్షణకు పోరాటానికి సిద్ధం కావాలని ఆయన కోరారు. రాహుల్ పట్ల పార్లమెంటు కార్యనిర్వాహక వర్గం తీసుకున్న చర్యలను తక్షణం ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో బిజెపికి నూకలు చెల్లక తప్పదని ఆయన హెచ్చరించారు.



## సున్నం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న తాటి

**అన్నపురెడ్డిపల్లి మార్చి 24 (మనం న్యూస్):** మండల పరిధిలోని తొట్టి పంపు గ్రామంలో సున్నం చిన్న వెంకటేశ్వర్లు, భద్రమ్మ దంపతుల కుమారుడు శివప్రసాద్ వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను నూతన వస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు.అనంతరం వివాహ వేడుకల్లోక్యాషియో వాయించి పెళ్లికి వచ్చిన బంధువులతో కలిసి సందడి చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు భీముడు నాయక్, చెరుకూరి రవి, రాంబాబు, ఇనపనూరి రాంబాబు, చల్లా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్టుల పంపిణీ

**సత్తుపల్లి టౌన్, మార్చి 24 (మనం న్యూస్):** పవిత్రమైన రంజాన్ మాస ఉపవాస దీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో సత్తుపల్లి లోని అమ్మ ఆశాఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని వికలాంగులకు వృద్ధులకు కులాలకు మతాలకు అతీతంగా రూ 600 రూపాయల విలువగల రంజాన్ కిట్టులను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటయ్య మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్న అమ్మ ఆశాఖాన్ చారిటబుల్ ట్రస్ట్ రంజాన్ మాస ఉపవాస దీక్షలు ప్రారంభమైన సందర్భంగా రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టటం అభినందనీయ విషయం అన్నారు. రంజాన్ మాసంలో 30 రోజులు పాటు సత్తుపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ట్రస్టు ద్వారా కిట్టులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారని, దాతలు ట్రస్ట్ సభ్యులకు చేయూతగా నిలవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు.



## ఎమ్మెల్యే వనమాను సన్మానించిన మున్సిపల్ కౌన్సిల్

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 24 (మనంప్రతినిధి):** కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ను కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిల్ శుక్రవారం ఘనంగా సన్మానించింది. కొత్తగూడెం పట్టణ క్రమబద్ధీకరణ జీవో 76 కట్ ఆఫ్ డేటు 2014 నుండి 2020 వరకు పొడిగించినందుకు, కొత్తగూడెం మున్సిపాలిటీకి 115 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చినందుకు మున్సిపల్ కౌన్సిల్ ఎమ్మెల్యే వనమాను ఘనంగా సన్మానించింది. కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నందుకు, కొత్తగూడెం ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి క్రమబద్ధీకరణ పట్టాల కోసం సిఎం కెసిఆర్ తో చర్చలు జరిపి ప్రత్యేక జీవో సాధించినందుకు కృతజ్ఞతగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ , వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యుల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రఘు, అన్ని పార్టీల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



### రామ్‌చరణ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

**పాల్వంచ టౌన్, మార్చి 24(మనం న్యూస్) :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భంగా ఖాసిం న్యూ పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు అధ్వర్యంలో రామ్ చరణ్ పుట్టినరోజు వారోత్సవాలలో బాగంగా పాల్వంచ గట్టాయిగూడెంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో లో ప్రత్యేక పుజా కార్యక్రమం నిర్వహించారు. న్యూ పాలవంచ మెగా ఫ్యాన్ అధ్యక్షుడు ఖాసిం మాట్లాడుతూ రామ్ చరణ్ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని నిండు నూరేళ్ళు ఆరోగ్యతో ఉండాలని.త్రిబుల్ ఆర్ లాంటి మరెన్నో హిట్ సినిమాలు తీయాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నానాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాసిం,మస్తాన్, నాగరాజు, భాషా, రహిం,బాలాజీ,భాను, సిద్దు,భూషణం,రసుల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ జాతీయ స్థాయి పంచాయతీ అవార్డు అందుకున్న సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్

**.బోనకల్, మార్చి 24(మనం న్యూస్) :** మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నేషనల్ గ్రామ పంచాయతీ అవార్డు లో బాగంగా క్లీన్ అండ్ గ్రీన్, సామాజికంగా న్యాయంగా మరియు సామాజికంగా సురక్షితమైన గ్రామం మరియు పేదరికం లేని ప్రకటన మెరుగైన జీవనోపాధి గ్రామం నేషనల్ పంచాయతీ అవార్డు సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్ అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, ఇందుకు కారణమైన ఉప సర్పంచ్ , యం పి టి సి , వార్డు సభ్యులకు, ఆశా వర్కర్లుకు, అంగన్వాడీ టీచర్లుకి, ఐ కె పి లకు, పంచాయతీ సిబ్బందికి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఇల్లందు సింగరేణి ఏరియాలో పర్యటించిన అటవీ శాఖ అధికారులు

### నూతన జెకె ఉపరితల గని విస్తరణ కోసం అటవీ ప్రాంతం పరిశీలన

**ఇల్లందు మార్చి 24 (మనం న్యూస్) :** ఇల్లందు సింగరేణి ఏరియాలో శుక్రవారం అటవీశాఖ ఉన్నతాధికారులు జి.త్రినాథ్ కుమార్ ఐ.ఎఫ్.ఎస్.(ఐ.జి.ఎఫ్) సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ రీజినల్ ఆఫీస్, హైదరాబాద్ నూతన జేకే ఉపరితల గని విస్తరణ పనులలో భాగంగా ఏరియాలోని 151 హెక్టార్ల అటవీ భూమిని పరిశీలించారు. వారితో పాటు సురేంద్ర పాండే ఐ.ఎఫ్.ఎస్.(రిటైర్డ్) సింగరేణి ఫారెస్ట్ అడ్వైజర్, భీమనాయక్ఐ.ఎఫ్.ఎస్(కొత్తగూడెం జోనల్ ఆఫీసర్), రంజిత్ నాయక్ (డి.ఎఫ్ ఓ) అప్పయ్య (ఎఫ్ . డి.ఓ)లు పర్యటించారు. ఇల్లందు ఏరియా లో నూతన జే కే ఉపరితల గని కి సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ రావాల్సి ఉందని, ఈ పర్యటన అందులో భాగమని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు తెలిపారు. ఈ పర్యటనలో వారు 151 హెక్టార్ లో ఉన్న అటవీ భూమిని పరిశీలించారు.తదుపరి ప్రస్తుత జెకె ఉపరితల గని డంప్ యార్డ్ లను, డంప్ యార్డ్ లపై సింగరేణి సంస్థ ఏర్పాటు చేసినటువంటి ప్లాంటేషన్ పరిశీలించి సానుకూలంగా స్పందించి, సంభంధిత అధికారులకు తగు సలహాలు సూచనలు చేసారు. ఈ పర్యటనలో వీరి తోపాటు డి.రవి ప్రసాద్ జియం( ఎస్టేట్స్), జెవియల్.గణపతి జియం (ఎన్విరాన్మెంట్) పాల్గొనారు.ఈ కార్యక్రమంలో యస్ఓటు జి ఎం మల్లారపు మల్లయ్య, ఏరియా సర్వే అధికారులు బాలాజీ నాయుడు, నాగేశ్వర రావు, ఏరియా ఎస్టేట్స్ అధికారులు మహేశ్వర్, శివ వీర కుమార్, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయ రెడ్డి, కొత్తగూడెం కార్పొరేట్ అధికారులు బి.శ్రీనివాస్,సురేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మసీదు కమిటీ అధ్యక్షునికి ఘన సన్మానం

**దమ్మపేట, మార్చి 24(మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్లారం రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మసీదు కమిటీ అధ్యక్షుడు ఎస్కే దస్తగీర్ ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేద పండితులు ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత కామవరపు విజయ మారుతి శర్మ విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దస్తగిరి చాలా కష్టపడి పైకి వచ్చిన వ్యక్తిని అధ్యక్ష పదవికి తప్పనిసరిగా మంచి పేరు తీసుకొస్తాడని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు అదేవిధంగా హిందూ ముస్లిం భాయి భాయి అన్న నినాదంతో ప్రతి ఒక్కరు మెలగాలని ఆయన ఆకాంక్షించారు అదేవిధంగా తదనంతరం ప్రెస్ క్లబ్ దమ్మపేట తరపున శాలువాతో నూతన అధ్యక్షుడు దస్తగిరిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందలపల్లి దిశా కమిటీ సభ్యులు ఉప సర్పంచ్ గారపాటి సూర్యనారాయణ దంపతులు దస్తగిరిని గజమాలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దార మల్లికార్జునరావు సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు యార్ల గడ్డ భాస్కరరావు మాజీ ఉపసర్పంచ్ సినశెట్టి సత్యనారాయణ మండల యువ నాయకులు చామర్తి గోపి శాస్త్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగార్జున మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



### నేషనల్ పంచాయతీ అవార్డుల్లో సత్తా చాటిన

## 17 మంది గ్రామ పంచాయితీ సర్పంచులు కార్యదర్శులు

**బోనకల్ మార్చి 24 (మనం న్యూస్) :** మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నేషనల్ గ్రామ పంచాయతీ అవార్డ్స్ ప్రధానోత్స కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. మొదటిగా పేదరికం లేని జీవన ఉపాధి గ్రామపంచాయతీలు చిరునోముల రావినూతల గోవిందపురం ఏ ఆరోగ్యకరమైన పంచాయతీలు బోనకల్లు చొప్పకట్లపాలెం ముష్టికుంట్ల చైల్ పెండ్లి పంచాయతీలు లక్ష్మీపురం చిరునోముల బోనకల్ నీరు సరిపోయే పంచాయతీలు పెద్ద బీరువల్లి గోవిందపురం ఎల్ క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీలు రావినూతల మోటమఱ్ఱి నారాయణపురం గ్రామపంచాయతీలో తగినంత మౌలిక సదుపాయాలు బోనకల్లు తూటికుంట్ల కలకోట సామాజికమైన సురక్షిత మైన ఉన్న పంచాయతీలు నారాయణపురం,సీతానగరం రావినూతల మహిళా స్నేహపూర్వక పంచాయతీలు బోనకల్ రాపల్లి గార్లపాడు బెస్ట్ పంచాయతీలు తూటికుంట్ల తూటికుంట్ల రాపల్లి 17 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఘనంగా మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించడం ఉపాధ్యాయ పంచాయితీ సత్తా తత్ పురస్కార సన్మాన పత్రం ఎంఈఓ ఇంద్రజ్యోతి కి ఎలక్ట్రికల్ సిబ్బంది శేషగిరిరావు కి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచులు మాట్లాడుతూ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజల సహకారం వల్లే అవారడ్స్ దక్కిందని తమకు సహకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామ ఉపసర్పంచ్ లకు గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అభినందనలు తెలియజేశారు అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం ఎంపీడీవో బోడిపూడి వేణుమాధవ్ కు సాలువలతో ఘనంగా సర్పంచులు సన్మానించారు ఖమ్మం లో 25వ తారీఖున ఐ డి ఓ సి జిల్లా కార్యాలయం ఎంపిక కాబడిన చిరునోముల బోనకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శిలకు అవారడ్స్ ప్రధానోత్సవం చేయబడును అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు సౌభాగ్యం ఎంపీడీవో బోడిపుడి వేణుమాధవ్ ఈ ఓ ఆర్ డి సుబ్రహ్మణ్య శాస్త్రి ఎంఈఓ ఇందిరా జ్యోతి ఏఎస్ఐ దారెల్లి బాలస్వామి ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు కో ఆప్షన్ సభ్యులు జమాలుద్దీన్ సర్పంచులు కార్యదర్శులు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

### ఉత్తమ జాతీయ స్థాయి పంచాయతీ అవార్డు అందుకున్న సర్పంచ్ మఱ్ఱి తిరుపతిరావు

**బోనకల్ మార్చి 24 (మనం న్యూస్) :** మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నేషనల్ గ్రామ పంచాయతీ అవార్డు లో బాగంగా సుపరిపాలను ప్రోత్సహించడం వ్యక్తిగత ఆవిష్కరణ ప్రోత్సహించడం ప్రత్యేక ప్రయత్నాలు చేయడం లో గుడ్ గవర్నెన్స్ జాతీయ అవార్డు ఇవ్వడం జరిగింది గ్రామం నేషనల్ పంచాయతీ అవార్డు రావడం జరిగింది . ఈ కార్యక్రమంలో సర్పంచ్ మఱ్ఱి తిరుపతిరావు కు పంచాయతీ కార్యదర్శి పరశురాం కు శాలువా,మరియు ప్రషంశ పత్రంతో సన్మానించడం జరిగింది .సర్పంచ్ మఱ్ఱి తిరుపతిరావు మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది.ఈ అవార్డు రావటానికి కృషి చేసిన ఆశా వర్కర్లుకు, అంగన్వాడీ టీచర్లుకి, ఐ కె పి లకు, పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యం పి పి సౌభాగ్యం యం పి డి వో వేణు మాధవ్ పాల్గొన్నారు.



# ప్రజాప్రతినిధులు తమ విధులతో పదవులకు వన్నె తేవాలి..

## డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ రూరల్, మార్చి 24(మనం న్యూస్):** ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ విధులతో పదవులకు వన్నె తేవాలని డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానంలో భాగంగా 2021-2022 సంవత్సరానికి మండలం పరిధిలోని 17 పంచాయతీల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు అవార్డులు ప్రకటించడం జరిగింది. శుక్రవారం మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని రైతు వేదికలో అవార్డుల ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు జడ్పిటిసి సభ్యులు బరపటి వాసుదేవరావు ప్రశంశా పత్రాలు, షిల్ లతో పాటు, శాలువాలతో సర్పంచులను, కార్యదర్శులను సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. స్థానిక సమస్యలు పరిష్కరించడంలో సర్పంచులు, కార్యదర్శులు సఫలీకృతులయ్యారన్నారు. మిగిలిన తమ పదవీకాలంలో నిరంతరం ప్రజాసేవకై కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బరపటి వాసుదేవరావు,వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, ఎంపీడీఓ రవీంద్ర ప్రసాద్, ఎంపీవో నారాయణ, పెద్దమ్మ గుడి మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, ఉపాధి హామీ ఎపీవో రంగా, పలువురు సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుడు ప్రతాపనేని లక్ష్మయ్య కు తమ్మినేని ఘన నివాళి



**కొణిజర్ల మర్చి 24 (మనం న్యూస్ ):** కొణిజర్ల మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ మండల నాయకులు మాజీ నీటి సంఘం అధ్యక్షుడు రైతు సంఘం మండల అద్యక్షుడు ప్రతాపనేని లక్ష్మయ్య గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే..ఈసందర్భంగా పెద్దగోపతి సెంటర్ కు వచ్చిన అంతిమయాత్ర లో సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హజరై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి అంతిమయాత్ర లో పాల్గొన్నారు.. ముందుగా లక్ష్మయ్య మ్రుతదేహంపై సీపీఎం మండల సీనియర్ నాయకులు కొప్పుల క్రిష్ణయ్య జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోంతు రాంబాబు లు పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వరరావు బుగ్గవీటి సరళ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం కాంగ్రెస్ పీసీసీ సభ్యులు వడ్డె నారాయణ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ తాళ్లపల్లి క్రిష్ణ సీపీఐ జిల్లా నాయకులు యర్రా బాబు పొంగులేటి వర్గీయులు బాణోత్ విజయబాయి ఎంపీపీ గోసు మధు పరికపల్లి శ్రీనివాసరావు మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాసరావు వైరా టౌన్ రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు చింతనిప్పు చలపతిరావు సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య సీఐటీయూ జిల్లా నాయకులు తాటిపల్లి వీరభద్రం అనుమోలు రామారావు చంద్రశేఖర్ దండు క్రిష్ణ మంగా చెన్నారావు మాజీ సర్పంచ్ సామినేని నర్సయ్య మాజీ ఎంపీటీసీ తాళ్లూరి చిన్న పుల్లయ్య సర్పంచ్ దానియేలు సీపీఐ మండల కార్యదర్శి రమేష్ సొసైటీ డైరెక్టర్ లు లక్ష్మీ నారాయణ సుదర్శన్ సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి గుడిసె శ్రీను బుర్రి గోపయ్య ధానయ్య దోడ్డపనేని క్రిష్ణార్జున్ రావు రోషన్ కూమారి సరోజని తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ట్రాక్టర్ లోకి ఎక్కించి గ్రామంలో కి ఊరేగింపు నిర్వహించారు.ప్రతాపనేని లక్ష్మయ్య మ్రుతదేహన్ని చూసేందుకు గ్రామస్తులు భారీగా తరలివచ్చారు.

# మృతదేహంతో రహదారిపై ఆందోళన..





**వైరా, మార్చి 24(మనం న్యూస్) :** వైరా వైష్ణవి మిల్క్ ఫ్యాక్టరీలో వ్యాన్ డ్రైవర్ గా పనిచేసే వ్యక్తి గుండెపోటుతో మరణించడంతో ఆ ఫ్యాక్టరీ వద్ద ఖమ్మం వైరా జాతీయ రహదారిపై మృతుని బంధువులు శుక్రవారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. వైరాలోని వైష్ణవి మిల్క్ ఫ్యాక్టరీ నందు వ్యాన్ డ్రైవర్ గా పనిచేస్తున్న వైరా మండలం గరికపాడు కు చెందిన గుమ్మ ఉపేందర్ (30) శుక్రవారం మృతి చెందారు ఆ యువకుడు గత కొంతకాలంగా వైష్ణవి లో వ్యాన్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం విధులకు హాజరయ్యా డు ఫ్యాక్టరీ నుంచి హైదరాబాదు వైపు పాల ప్యాకెట్ లోడును డ్రైవింగ్ చేస్తూ తీసుకెళ్తున్న ఆయన హఠాత్తుగా వాంతులతో గుండెపోటుకు గురయ్యాడు విషయాన్ని గమనించిన కొందరు ఆయనను సమీప ఆస్పత్రికి చికిత్స పొందుతూ గంట వ్యవధిలోనే ఆయన మృతి చెందటం జరిగింది ఉపేంద్ర మృతికి వైష్ణవి యాజమాన్యం బాధ్యత వహించాల్సిందిగా తప్పక ఆ కుటుంబానికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై గంటసేపు మృతుని బంధువులు ఆందోళనకు దిగారు ఉపేందర్ మృతికి యాజమాన్యమే కారణమని ఆరోపించారు పరిస్థితిని తెలుసుకున్న కొన్నిజల్లు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చ చెప్పారు యాజమాన్యం బంధువులు బంధువులతో చర్చించి కుటుంబానికి నాలుగు లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించడంతో ఆందోళన విరమించినట్టు తెలిసింది ఉదయాన్నే స్వగ్రామం గరికపాడు కు తరలించారు.

# ఇల్లందు గిరిజన బాలుర వసతి గృహ సమస్యలు పరిష్కరించాలి

## పిడిఎస్‌యు డిమాండ్



**ఇల్లందు మార్చి 24 (మనం ప్రతినిధి):** ఇల్లందు పట్టణపరదిలోని వివిధ వసతి గృహాలను శుక్రవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం .పి డి ఎస్ యు. ఆధ్వర్యంలో పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పిడిఎస్యు కోశాధికారి జె. గణేష్ మాట్లాడుతూ..పట్టణంలో వివిధ వసతి గృహాల్లో పై అధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థులకు శాపంగా మారిందని చదువు కొరకు సుదీర్ఘ ప్రాంతాల నుండి పట్టణాలకు చేరుకుంటున్న గిరిజన విద్యార్థులకు సమస్యలు ఎదురవుతున్నాయని పరీక్షల సమయంలో కూడా ఈ తిప్పలు తప్పడం లేదని ముఖ్యంగా ఇంటర్ పరీక్షలు నడుస్తున్నా తరుణంలో పట్టణంలోని గిరిజన బాలుర వసతిగృహం పి ఎం హెచ్ లో భోజన సమస్య తీవ్రంగా ఉందని సరైన వంటలు లేక విద్యార్థులు కారంపొడి వేసుకొని తింటున్నారని పురుగులు పట్టిన కూరగాయలు తో వంటలు వండుతున్నారని వీటివలన విద్యార్థులు అనారోగ్యం దెబ్బతిన్నదా అని అధికారుల్లో పర్యవేక్షించకపోవడం స్థానిక స్థానిక అధికారులు ఇదే అదునుగా భావిస్తూ ఇష్ట రాజ్యాంగ హాస్టల్లో నడుపుతున్నారని ఇప్పటికైనా పై స్థాయి అధికారులు హాస్టల్స్ ను పర్యవేక్షణ చేయాలని విద్యార్థుల సమస్యలు భోజన సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దు, ప్రభకర్, కూమార్ పాల్గొన్నారు.

# చిరుధాన్యాల పై అవగాహన...



**వైరా, మార్చి 24 (మనం న్యూస్ ) :** వైరా 1 ఎ డబ్ల్యూ సి నందు పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా బాలింతలకు, పిల్ల తల్లులకు చిరుధాన్యాల పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాలు తినడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. ఇకపై క్రమం తప్పకుండా చిరుధాన్యాలను ఆరోగ్య రీత్యా తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఎస్ యు డబ్ల్యు, ఎస్ ఏ ఎం ఎం ఏ ఎం పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిమిత్తం వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి పరీక్షలు చేశారు. పిల్లలకు రక్త నమూనా సేకరించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ముగ్గురిని ఎన్ ఆర్ సి కి రిఫర్ చేశారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పి మాలతి కుమారి వైరా ప్రభుత్వ వైద్యులు ఉదయలక్ష్మి సి హెచ్ ఓ అంగన్వాడి టీచర్లు బి సుజాత సునీత బి శ్రీదేవి పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ విజేతలు



**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 24 (మనంప్రతినిధి):** కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఎన్నికలలో సీనియర్ న్యాయవాది రమేష్ కుమార్ మక్కడ్ ప్రెసిడెంట్ గా కాసాని రమేష్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, శుక్రవారం జరిగిన మిగతా పదవుల కొరకు అభ్యర్థులు పోటీపడగా, ఉపాధ్యక్షుడిగా దుంద్ర రమేష్ కు 96 వోట్లు పోలవగా గడిపల్లి మహేష్ కు 39 జనపరెడ్డి గోపికృష్ణ కు 26, గాదే సునంద కు 28 రాజేష్ కు 12, ప్రధాన కార్యదర్శిగా రావిలాల రామారావుకు 164, కట్కోజ్వల నాగేశ్వరరావుకు 27 , ఎల్.రవి కుమార్ కు 8, నోటా 3, కోశాధికారిగా సంతోష్ లాల్ సాహూ కు 156 ,అరకల కరుణాకర్ కు 44 రాగా ,నోటా 2 స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా పిట్టల రామారావుకు 118 రాగా, లక్కినేని వెంకట దుర్గారావుకు 78 రాగా,నోటా 1 ,లైబ్రరీ సెక్రటరీగా యాస యుగంధర్ కు 98 భూక్యా నరేష్ కు 80 ఆర్తి మక్కడ్ 21 నోటా3 మహిళా రిప్రజెంటేటివ్ గా అత్తలూరి మనోరమకు 132 రాగా, నల్లమల ప్రతిభకు 69 నోటా 1 వచ్చింది. బారెన్నికలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. మొత్తం 214 వోట్లకు గాను 202 పోలైనవి. చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ గా పలివేల సాంబశివరావు, ఎలక్షన్ ఆఫీసర్లుగా మెండు రాజమల్లు, జికే అన్నపూర్ణ ,పాల రాజశేఖర్ లు వ్యవరించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన డా.కోట రాంబాబు

**బోనకల్ మార్చి 24 (మనం న్యూస్) :** బ్రాహ్మణపల్లి గ్రామంలో సొసైటీ డైరెక్టర్ వంగల కృష్ణ గుండెపోటుతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం నిదానపురం గ్రామంలో గ్రామ మాజీ ఎంపీటీసీ అల్లూరి కృష్ణ అక్క అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమాల్లో రాపల్లి గ్రామ సర్పంచ్ మందడపు తిరుమలరావు , బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ రవీంద్ర నరోత్తమరెడ్డి , గాలి కృష్ణ , నాగరాజు , వేంపాటి ప్రభాకర్ గుదిధ కృష్ణ , దారెల్లి కాటయ్య జెర్రిపోతుల వెంకట , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు కార్యోన్ముఖులు కావాలి

**మహబూబాబాద్, మార్చి 24 (మనం ప్రతినిధి):** క్షయ వ్యాధి నిర్మూలనకు సంయుక్తంగా పోరాడితేనే వ్యాధిని సమూలంగా అరికట్టవచ్చునని జిల్లా కలెక్టర్ శశాంక తన అభిప్రాయాన్ని వెల్లడించారు.శుక్రవారం ఐడిఓసి లోనే సమావేశ మందిరంలో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... క్షయ వ్యాధి నిర్మూలనకు వైద్యశాఖ కృషి ఒక్కటే సరిపోదని స్వచ్ఛంద సంస్థలు ప్రజలు సంయుక్తంగా పోరాడినప్పుడే వ్యాధి నియంత్రణకు కృషి చేసినప్పుడే క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా చూడగలుగుతామన్నారు.శాంపిల్స్ సేకరణ లక్ష్యంగా కాదని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా శాంపిల్స్ సేకరణ పెట్టుకోవాలని అప్పుడే క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యమవుతుందన్నారు.జిల్లాలోని ప్రతి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించాలన్నారు ప్రజలు కూడా క్షయ వ్యాధి పరీక్షలలో జాప్యం తగదని రెండు వారాలపాటు తడి పొడి దగ్గుతో ఉన్నవారు మొహమాట పడకుండా రోగాలను దాచుకోకుండా నిర్మోహమాటంగా వైద్యుల వద్ద చెప్ప గలగాలని తద్వారా ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించే పరిస్థితి ఉండదన్నారు క్షయ వ్యాధి వైద్యంలో తాత్కాలిక ఉపశమనం తగదని శాశ్వత నిర్మూలన కొరకు చర్యలు తీసుకుంటేనే తప్ప పరిష్కారం ఉండదని ఈ విషయం నిరుపేదలు గ్రహించగలగాలన్నారు.ప్రచార కార్యక్రమాలపై ప్రధాన దృష్టి పెట్టాలన్నారు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలన్నారు. కోవిడ్ వలన ప్రజలు ఆరోగ్యం విషయమై ముందస్తు జాగ్రత్తలపై దృష్టి పెట్టడం




జరిగిందని అదే రీతిలో క్షయ వ్యాధిపై కూడా ముందస్తు చర్యలు పైనే వైద్యులు దృష్టి పెడుతూ క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలన్నారు క్షయ వ్యాధి నిర్మూలనలో జిల్లా ప్రథమ స్థానం చేరుకునేందుకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలన్నారు.జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలలో క్షయ వ్యాధి పరీక్ష లకు చర్యలు తీసుకుంటామన్నారు డాక్టర్లు స్వచ్ఛంద సంస్థలు ప్రజలు కలిసి సంయుక్తంగా క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామన్నారు. అనంతరం క్షయ వ్యాధి నిర్మూలనకు అంకితభావంతో కృషిచేసిన సిబ్బందికి వ్యాసర సేన పోటీలు లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందించి కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి హరీష్ రాజు జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త శ్రీనివాస్ ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వెంకట రాములు క్షయ వ్యాధి నిర్మూలన కోఆర్డినేటర్ మురళీధర్ డాక్టర్ సుధీర్ రెడ్డి ఉపవైద్యాధికారులు అంబరీష రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు వెంకట వరప్రసాద్ ప్రముఖ ఫిజీషియన్ రూపులాల్ వైద్యశాఖ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్థంతి సందర్భంగా కొవ్వొత్తుల ప్రదర్శన

**కొత్తగూడ, మార్చి 24 (మనం న్యూస్) :** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వతంత్ర ఉద్యమంలో రాజీలేని పోరాటం నిర్వహించి ఉరి తాళ్ళను గేలి చేస్తూ ఉద్యమించిన షహీద్ భగత్ సింగ్ రాజ్ దేవ్ ల 92వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడ మండలంలోని ముస్మీ లడాయి గడ్డ ఎదళ్ళపల్లి గ్రామాలలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. దీనికి ముందు భగత్ సింగ్ చిత్రపటానికి ఎర్రని పూలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ పి వై ఎల్ మండల కార్యదర్శి కల్తి వెంకన్న మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం కోసం షాహిద్ భగత్ సింగ్ తన ఉద్యమ సహచరులైన రాజు గురు సుఖదేవ్ లతో నూనుగు మీసాల వయసులోనే నిస్వార్థంగా రాజీలేని పోరాటాలు నిర్వహించి తన 23వ ఏటనే ఉరి కంబాన్ని ఎక్కిన జాతీయ ఉద్యమ విప్లవ వీరులని అన్నారు. నేడు అనేక సంఘాలు రాజకీయ పార్టీలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం భగత్సింగ్ వర్ధంతులను జయంతులను జరుపుతున్నారని అన్నారు బిజెపి కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో రాష్ట్రంలో మతోన్మాద కుల దురహంకార దాడులు రోజు రోజు పెరుగుతూ హిందూ ముస్లిం దళిత మైనారిటీ వర్గాల ప్రజల మధ్య వైశాల్యాలు పెంచుతున్నారని అన్నారు అందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి అశాస్త్రీయమైన పాఠ్యాంశాలను కర్క్యులంలో చేర్చి విద్యార్థుల



మెదడులో హిందూ మతోన్మాద భావజాలాన్ని చో పిస్తుందని అన్నారు నేడు ప్రశ్నించిన ప్రతి గొంతు పైన ఉక్కు పాదం మోపుతూ కవులను కళాకారులను రచయితలను మేధో సంపత్తి వర్గాలను నిర్బంధిస్తున్నారని వారు అన్నారు. అందుకే నేటి విద్యార్థి యువతరం భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవుల పోరాట వారసత్వాన్ని ఉనికి పుచ్చుకొని హిందూ మతతత్వ కుల చాందసవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ నాయకులు పూర్ణచందర్ గట్టి సురేందర్ గట్టి సతీష్ జక్కుల సమ్మయ్య గజ్జి సోమన్న జినుకల మహేష్ రాజమల్లు కాసర్ల నాగేష్ రాస మల్ల శ్రీను జామ్ల గోపి పిట్టల దేవేందర్ వెంకన్న గుర్రం అజయ్ రాజు గణేష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటీన్లతో కూడిన పోషకాహారంతో క్షయ వ్యాధిని అరికట్టివచ్చు

**గార్ల, మార్చి 24 (మనం న్యూస్) :** ప్రోటీన్లతో కూడిన పోషకాహారంతో క్షయ వ్యాధిని అరికట్టవచ్చునని ముల్కనూరు పిహెచ్సి వైద్యులు అవినాష్ అన్నారు. శుక్రవారంనాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పురవీధులలో ముల్కనూరు పిహెచ్సి ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ క్షయ అనేది ఒక అంటు వ్యాధి అని, బ్యాక్టీరియా ద్వారా సంక్రమించి ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని ముఖ్యంగా దగ్గినప్పుడు గాలి ద్వారా సంక్రమిస్తుందని పేర్కొన్నారు. బరువు తగ్గిపోవడం ఛాతిలో నొప్పి, బలహీనంగా లేదా అలసటగా అనిపించడం రాత్రిపూట చెమట పట్టడం ఉమ్మిలో రక్తం పడడం,జ్వరం రావడం, తెమడతో ఎడతెరిపిలేని దగ్గు, ఆకలి మందగించడం క్షయ వ్యాధి లక్షణాలతని తెలిపారు. జరుగుతుందని అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. టీబీ చికిత్స తీసుకునే వారికి పోషకాహార నిమిత్తం నిక్షయ పోషణ




యోజన ద్వారా నామోదు చేసుకున్న టీబీ రోగులకు ప్రతినెల 500 రూపాయలు చికిత్సా కాలమంతా అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, రైతు సమన్వయ కమిటీ మండల ప్రధాన కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, గార్ల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ హనుమంతరావు, సూపర్ వైజర్లు ఇస్మాయిల్, శ్రీహరి, రాధాకృష్ణ, ఎం ఎల్ హెచ్ పి , ఏఎన్ఎంలు, ఆశాలు, గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ గుగులోత్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## దేవేందర్ కుటుంబ సభ్యులకు ఎంఎల్ఏ శంకర్ నాయక్ పరామర్శ

**మహబూబాబాద్ రూరల్, మార్చి 24(మనం న్యూస్) :** నెల్లికుదురు మండలం కాచికల్ గ్రామం తిమ్మ తండాలో కరెంటు షాక్ తో ఇటీవల మృతిచెందిన గుగులోత్ దేవేందర్ కుటుంబ సభ్యులను మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ పరామర్శించారు. కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, జంగ వంశీ, సర్పంచ్ లు, భారాస నాయకులు తదితరులు ఉన్నారు.



## దివ్యాంగులకు 5 శాతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

### – ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా

**కురవి, మార్చి 24 (మనం న్యూస్) :** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పి.ఆర్.డి) కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వికలాంగులకు 5 శాతం ఇవ్వాలని చట్టంలో ఉన్న ఎక్కడ అమలు జరపడం లేదని. కురవి మండల తహాశీల్దార్ ఇమ్మానుయేల్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పి.ఆర్.డి) జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా మాట్లాడుతూ. ప్రభుత్వం అత్యంత నిరుపేదలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వికలాంగులకు 5 శాతం ఇవ్వాలని చట్టంలో ఉన్న ఎక్కడ అమలు జరపడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి చట్టం ప్రకారం కట్టిన ఇండ్లల్లో 5 శాతం ఇవ్వాలి. కొత్త రేషన్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని సంఘం తరపున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రడం గౌరమ్మ, కర్నాటి మల్లికార్జున్,ముత్తినేని సీతారామయ్య, ఈర్రి యాకయ్య, ఎల్డి మహేష్,రడం సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సామాజిక రచయితల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఇమ్మడి రాంబాబు నియామకం

**తొర్రూర్ టౌన్, మార్చి 24 (మనం న్యూస్)** :తెలంగాణ సామాజిక రచయితల సంఘ మహబూబాధ్ జిల్లా అధ్యక్షుడిగా తొర్రూరు మండల కేంద్రానికి చెందిన రచయిత,కవి ఇమ్మడి రాంబాబు ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడీ సతీష్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. ఈ మేరకు వారికి నియామక ఉత్తర్వులను అందించారు. అనంతరం సతీష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి రచయితలేనని, ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళను కదిలిస్తుందని, రచయితలు సమాజ వికాసానికి కృషి చేస్తూ సామాజిక అంశాలపై దృష్టిని కేంద్రీకరించి తమ రచనలు చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు సతీష్ రెడ్డికి,శ్రీనివాస్ రెడ్డికి రాంబాబు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.



## అభయాంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ఠ

**గూడూరు, మార్చి 24 (మనం న్యూస్):** గూడూరు మండలం భూపతిపేట గ్రామంలో శుక్రవారంనాడు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముక్క లక్ష్మణ్ రావు,వెంకట్ కృష్ణ రెడ్డి, సురేందర్, అశోక్, కటార్ సింగ్, కుమార స్వామి, మన్మోహన్ రెడ్డి, రహీం, సంపత్ రావు, భారాస నాయకులు తదితరులు ఉన్నారు.



## వివోఏల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలి.....

### – కందుల శోభా రాణి



**గార్ల, మార్చి 24 (మనం న్యూస్)** :తెలంగాణ రాష్ట్రంలో గ్రామస్థాయిలో పొదుపు సంఘాల సభ్యుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న18500 మంది వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఐకెపి వివోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభా రాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంనాడు స్థానిక ఐకెపి కార్యాలయంలో వివోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆద్వర్యంలో ఏపిఎంకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వివోఏలకు సెర్ప్ ఉద్యోగులగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని, అధిక పని భారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని,10 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రతి వివోఏకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని తదితర సమస్యలన్నీ పరిష్కరించే వరకు ఆన్లైన్, ఆఫ్ లైన్ వర్క్ లు బంద్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ వివోఏల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బోల ఉమా, మోడం వినోద, , కోశాధికారి అనిత, లక్ష్మి,అరుణ, విజయ, కల్పన,విజయ్ కుమార్, మంగ్య, సైదులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్‌కు హాజరైన బీఆర్ఎస్ నేత రవిచంద్ర



**కురవి, మార్చి 24 (మనం న్యూస్)** : ఎలుకచెట్టు తండా గ్రామ పంచాయతీలోని భద్రు తండాలో నూతన వధూ వరులు రాంబాబు-అఖిల లా వివాహ రిసెప్షన్ వేడుకకు డోర్నకల్ బీఆర్ఎస్ యువనేత డిఎస్ రవిచంద్ర. కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి,రాష్ట్ర యూత్ నాయకులు గుగులోతు రవినాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలోత్ రమేష్,వార్డుమెంబర్ లు గుగులోతు వీరన్న,భూక్య భాస్కర్, మండల నాయకులు మల్లెపాక మధు,నీలం నాగరాజు, నేరడ ఉప సర్పంచ్ హేమంత్,చిన్న గూడూరు సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్, యూత్ మండల నాయకులు భూక్య మల్చూర్,భూక్య రాజు,నరేష్ హాజరయ్యారు.

## ఏబీసీలో జరుగుతున్న కుక్కల ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషనులు

### – మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



**తొర్రూరు, మార్చి 24 (మనం న్యూస్)** : అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్కు కుక్కలు ఇప్పటికీ 68 కుక్కల దాకా తరలించమన్నారు అందులో 59 మేల్ 9 ఫిమేల్ కుక్కలకి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేయించామని మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు వార్డ్ ల యందు కుక్కలను పట్టుకోవడం జరుగుతుందన్నారు. వాటికి రోజు అనిమల్ బర్త్ కంట్రోలు సెంటర్ లోనే ఫుడ్ ప్రిపేర్ చేస్తున్నామని వాటికి సపరేట్ కిచెన్ కూడా ఏర్పాటు చేశామన్నారు రోజు ఐదు కుక్కలకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తున్నామన్నారు యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లో 20 కుక్కలు ఉండేదాకా షెడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఆపరేషన్ అయిన తర్వాత వాటిని రెండు రోజులు అబ్జర్వేషన్ లో ఉంచి వదిలేస్తామన్నారు, కుక్కలు కరిచిన కూడా ఏం కాకుండా వాటికి ఆంటీ రాబిస్ ఇంజెక్షన్లు వేస్తున్నామని అన్నారు.

## అన్ని దానాలలో కెల్ల అన్నదానం గొప్పది

### – టీచర్స్ క్లబ్ అధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య




**తొర్రూరు, మార్చి 24 (మనం న్యూస్ )** :అన్ని దానాల కన్న ఆకలి తీర్చే అన్నదానం మహా గొప్పదని లయన్స్ క్లబ్ టీచర్స్ అధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య అన్నారు. టీచర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్ మానస దంపతుల సహకారంతో వారి కుమారుడు స్వాస్థ కార్తీక్ వెల్‌కమ్ టూ హోమ్ కార్యక్రమం ను పురస్కరించుకుని స్థానిక అన్నారం రోడ్ లో ముత్యాలమ్మ గుడి దగ్గర గుడిసెలలో నివసించే నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ సురేష్ మానస దంపతులు వివిధ పాఠశాలలో పిల్లలకు అవసరమైన సామగ్రి పంపిణీ,వస్త్ర దానం,పండ్లు పంపిణీ ,ఆర్థిక సహాయం చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్,తోట రమేష్,గుడిసె వాసులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### – రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



**కొత్తగూడ, మార్చి 24 (మనం న్యూస్ )**: గిరిజన ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు .శుక్రవారం జిల్లాలోని అత్యంత మారుమూల ప్రాంతమైన ఏజెన్సీ ప్రాంతంలోని కొత్తగూడ మండలం ముస్మి గ్రామంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీకారం చుట్టారు.జిల్లా కలెక్టర్ శశాంక జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు ములుగు శాసనసభ్యులు సీతక్క లతో కలిసి మంత్రి సుమారు 70 లక్షలతో బిటి రోడ్డు, 20 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనం లకు శంకుస్థాపన చేశారు. అనంతరం భవన నిర్మాణం పనులకు భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమన్నారు. నీటి ఎద్దడి పై నీటిపారుదల ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు అనంతరం ప్రజలతో మాట్లాడుతూ గిరిజన ప్రజలకు పాకాల చెరువు నీటిపై ఎత్తిపోతల పథకం నిర్మించి ఈ ప్రాంతంలోని గొలుసు కట్టు చెరువులన్నింటినీ సాగునీరు తో నింపుతామని తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు త్రాగునీరు కొరత ఉండదన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ గిరిజన యువత చదువుకోవాలన్నారు పిల్లల చదివే పెద్దలు ఆస్తిగా పరిగణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కుమారి ఆంగోత్ బిందు ములుగు శాసన సభ్యురాలు సీతక్క ఐ టి డి ఏ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి హేమలత తాసిల్దార్ నరేష్ ఎంపీడీవో భారతి తదితరులు పాల్గొన్నారు.

## విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### – సిపిఐ చేపట్టిన ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయండి

### – సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి.




**గార్ల, మార్చి 24 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు అవుతున్న రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను అమలు చేయడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి రెడ్డి అన్నారు.నేటి నుండి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం నుండి నిర్వహిస్తున్న ప్రజాపోరుయాత్ర ను విజయవంతం చేయాలని కోరుతూ గార్ల మండల కేంద్రంలోని స్థానిక సీపీఐ కార్యాలయం నల్లమల్ల గిరిప్రసాద్ భవనంలో సీపీఐ మండలపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారంనాడు పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మహబూబాబాద్ జిల్లా సీపీఐ కార్యదర్శి బి.విజయసారధి పాల్గొని మాట్లాడారు. ఏపిలో పోలవరం ప్రాజెక్టు, తెలంగాణలో బయ్యారంలో ఉక్కు కర్మాగారం, ఖాజీపేట లో రైల్వే కోచ్ కార్మాగారం, ములుగులో గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని విభజన చట్టం లో పేర్కొన్నారు. భద్రాచలం రామయ్య పరిసర ప్రాంతంలో ఉన్న 7 మండలాలు తెలంగాణలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెట్టింది.ప్రయివేటికరణే బిజెపి లక్ష్యంగా పని చేస్తుందని చెప్పారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ను నిర్వీర్యం చేసేందుకు ప్రధాని మోడి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ లను అమ్ముకుంటున్న బిజెపి పార్టీ రాష్ట్రం లో ఎలాగైనా అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తుందని చెప్పారు. తెలంగాణ కు ఏమి ఇచ్చారని అధికారంలోకి రావాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు. సిపిఐ అధ్వర్యంలో బయ్యారం నుండి ప్రారంభం అవుతున్న ప్రజా పోరు యాత్రను పది రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈ పోరు యాత్ర చేపడుతున్నామని చెప్పారు.3 నల్ల చట్టాలను తీసుక వచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తున్నారని, వామపక్షాల కృషి తో ఉపాధి హామీ చట్టం, పోడు హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టాలను ప్రధాని మోడి నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు.పోడు సాగుదారులందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారందరికీ ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజా పోరుయాత్ర ప్రారంభానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కునం నేని సాంబశివరావు అజరవుతారని,హన్మకొండలో జరుగు ముగింపు సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా,ఎంపీ పి. సంతోష్ కుమార్,చాడ. వెంకటెడ్డి,సీపీఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ ,లు పాల్గొననున్నారని తెలుపరు.ఈ కారుఅక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కట్టే బోయిన.శ్రీనివాస్,మండల సీపీఐ కార్యదర్శి జంపాల వెంకన్న,బాదం లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహారం అందించాలి




**తొర్రూరు, మార్చి 24 (మనం న్యూస్)** : అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు వరి, మొక్కజొన్న, మామిడి పంటలకు ఎకరాకు 25వేల రూపాయలు,మిరప రైతులకు 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోజు తొర్రూర్ లో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు నష్టపరిహారం క్రింద ప్రకటించిన పది వేల రూపాయలు ఏమాత్రం సరిపోదన్నారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ పై కేసిఆర్ స్పందించకపోవడం సిగ్గు చేటని తక్షణమే సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ పై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు రేపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నేతృత్వంలో హైదరాబాద్లో ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా ఏర్పాటు చేయడున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,15వవార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు,పైండ్ల రాజేష్,బొమ్మనబోయిన కుమార్, రాయపురం రాజకుమార్, నూకల నవీన్, సందీప్, మంగళపల్లి యాకయ్య,శివ, పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టడం పిరికిపంద చర్య

## – తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్

**తొర్రూరు, మార్చి 24 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షులు జక్కుల రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాజీ ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పడుతున్న బాధలను చూసి వాటిని తెలుసుకొనేందుకు గతంలో భారత్ జూడో యాత్ర చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న క్రమంలో యాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యకు పాల్పడుతూ రాహుల్ గాంధీ పై అక్రమ కేసును బనాయించడం సిగ్గుచేటని ఆరోపిస్తూ భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన కుటుంబాన్ని మరియు కాంగ్రెస్ పార్టీ పై అప్రతిష్ట పాలు చేసేందుకు బిజెపి ప్రయత్నాలు చేయడం సమంజసం కాదని పేర్కొంటూ రాజకీయంలో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని తెలుపుతూ రాహుల్ గాంధీ పై కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను దేశ ప్రజలు గమనిస్తున్నారని 2024లో బిజెపి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయడం ఖాయమంటూ రాహుల్ గాంధీ పై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడి ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాహుల్ గాంధీ వెంట ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం వీర సైనికులుగా పనిచేస్తారని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలలో అనేక వర్షాలు పడి రైతులు పండించిన పంటలు నీట మునిగిన సందర్భాలు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్క రైతును కూడా పరమర్శించిన దాకులాలు లేవని ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న



తరుణంలో రైతులపై లేనిపోని ప్రేమను వల్కపోస్తూ రైతుల వద్దకు వెళ్లడం తన దివాలాకురుతనానికి నిదర్శనమంటు వర్షంతో నష్టపోయిన రైతులకు ఎకరాకు పది వేల రూపాయల ఆర్థిక సాయం చెల్లిస్తానన్నడం సరికాదంటూ ఎకరాకు 25 వేల రూపాయల ఆర్థిక సాయం తక్షణమే అందించాలని కోరుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను మరియు ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ఆప్రజాస్వామిక చర్య అని వర్ణిస్తూ ప్రజాస్వామ్యంలో తమ సమస్యలను శాంతియుతంగా తెలిపే హక్కు ఉందన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, పెద్ద వంగర మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, జిల్లా నాయకులు దుంపల శ్యామ్, మేకల కుమార్,తొర్రూర్ ఎస్టీ సెల్ అధ్యక్షులు జాటోతు రవి నాయక్, పెద్దవంగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్, రాయపర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ మధు,ముఖ్య నాయకులు కన్నెకంటి కృష్ణారెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి,మంద నరేందర్ రెడ్డి, కర్ర అశోక్ రెడ్డి, ఉప్పలయ్య మరియు యూత్ నాయకులు అభిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**తొర్రూరు, మార్చి 24 (మనం న్యూస్) :** మండలంలోని హరిపిరాల గ్రామంలో శుక్రవారం నాడు కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ర్యాలీ తో పాటు గ్రామసభను నిర్వహించారు . అనంతరం




పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ ప్రజలు నీటిని వృధా చేయకుండా కాపాడుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శం నిలవాలని ఆయన అన్నారు. వీటిని వృధా చేయడం మూలంగా తాగు సాగు నీటి సమస్యతో పాటు మరెన్నో రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉందని దీనిని ఎదిరించడానికి ప్రతి ఒక్కరు కృషిచేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలను చైతన్యవంతం చేయాలని. కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజు, కార్యదర్శి దేవయ్య, ఇన్చార్జి హెచ్ఎం సుధాకరచారి, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ఆర్ఎం శ్రీనివాస్, నాగరాజు, మురళి, పాల్గొన్నారు.

# పెద్దతండా వాసికి డాక్టరేట్

**కురవి, మార్చి 24 (మనం న్యూస్) :** పెద్ద తండ కు చెందిన గుగులోత్ గ్యామ ,లక్ష్మి దంపతుల రెండవ కుమారుడు ఎ రవీందర్ కి ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగం నందు ప్రొఫెసర్ రవీంద్రనాథ్ కె మూర్తి (విద్య విభాగం ప్రిన్సిపల్)మార్గదృకత్వంలో ' ఎ స్టడీ ఆన్ సెర్టియన్ ఫ్యాక్టరీస్ రిలేటెడ్ టూ అకాడమిక్ పెర్ఫామెన్స్ అమాంగ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ అనే అంశంపై పరిశోధన నిర్వహించి,తన పరిశోధన గ్రాందామును ఉస్మానియా యూనివర్సిటికీ సమర్పించారు. అలాగే తన పరిశోధన పత్రాలను పలు అంతర్జాయస్థాయిలో, జర్నల్ లో ప్రచురించారు. యూజీసీ నెట్ జేఆర్ఎఫ్ ఫెలోషిప్ తో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఎన్ఈటీ, ఎస్ఈటీ వంటి పరీక్షల యందు ప్రదముడిగా నిలిచాడు,పలు రకాల సబ్జెక్ట్ ల లో 5 పీజీ లు కూడా పాస్ అయినాడు. ప్రస్తుతం ఏపీ లో కర్నూల్ జిల్లాలో గల నవోదయ గురుకుల పాఠశాలలో మానసిక నిపుణుడు (ఎడ్యుకేషనల్ కన్సుసెలర్ గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు తండ వాసులు అభినందనలు తెలిపారు.



# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**గార్ల, మార్చి 24 (మనం న్యూస్) :** అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి గార్లలో బిఆర్ఎస్ పార్టీ రైతుల ఆద్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షతన ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ సూచనల మేరకు రైతులు బిఆర్ఎస్ నాయకులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, అజ్మీర బన్సీలాల్, ఎంపీటీసీల ఫోరం మండలం అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, ఆత్మ కమిటీ సభ్యులు మందనపు భాస్కరరావు, తోట కొండలరావు, మర్రిగూడెం ఆలయ కమిటీ చైర్మన్ భూక్య అమర్ చంద్, పోచారం గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు లింగాల ఉమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు మాలోతు సురేష్, గుండా శ్రీనివాసరెడ్డి,



ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మాలోత్ రమేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గాజుల గణేష్, ఇస్లావత్ రావుజీ, మండల నాయకులు మోడెం కొమురయ్య, రెడ్డిమల్ల ఉమేష్, గుణగండ్ల బాబు, రామకృష్ణ, సోషల్ మీడియా ప్రతినిధులు వల్లపుదాసు వెంకటేశ్వర్లు, అలవాల శ్రీనివాసరావు, సిరుమర్తి చంద్రశేఖర్ ప్రజాప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాత్రకు సంఘీభావం తెలిపిన కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి

**కురవి, మార్చి 24 (మనం న్యూస్) :** యాత్రకు సంఘీభావం తెలిపిన కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, కురవి ఎంపీటీసీ చిన్నం భాస్కర్, బీఆర్ఎస్ మండల నాయకులు మల్లెపాక మధు,నీలం నాగరాజు, మామిడాల హేమంత్, కొల్లూరి సురేష్,నీలం సుధాకర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# 25న హైదరాబాద్‌లో నిరుద్యోగ మహాధర్నా

## – బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్

**కొత్తగూడ, మార్చి 24 (మనం న్యూస్) :** టీఎస్ పి ఎస్ సి పేపర్ లికేజ్ పై సిట్టింగ్ జడ్జి తో విచారణ జరపాలని, పేపర్ లికేజ్ కు బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ ను కేబినెట్ నుండి భర్తరఫ్ చెయ్యాలని మరియు టి ఎస్ పి ఎస్ సి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు ఒక లక్ష్మ రూపాయలు చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ధర్నా చౌక్, ఇందిరపార్క్ లో నిర్వహించే నిరుద్యోగ మహాధర్నాను విజయవంతం చెయ్యాలని బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి మురళి అధ్యక్షతన బీజేపీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్ మాట్లాడుతు ఈ పేపర్ లీకేజ్ వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలని, అదేవిధంగా ఇప్పటివరకు జరిగిన ఎగ్జామ్స్ అన్నింటి పైన సమగ్రమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి లిక్కర్ కేసు నుండి ఎమ్ ఎల్ సి కవితను కాపాడే పని మానేసి, విద్యార్థి నిరుద్యోగులు నిన్ను సీఎం చేసిన ప్రజల గురించి ఆలోచించి టి ఎస్ పి ఎస్ సి వ్యవహారంపై సిట్టింగ్



హైకోర్టు జడ్జించే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు వాసం. మునిందర్, బీజేపీ జిల్లా కార్యదర్శి భూపతి. తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శులు యాదగిరి. మురళి, తోటకూరి. మధు, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం. నరేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి వజ్జ. రవి, బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టె. శ్రీను, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు గుగులోత్. రూప్ల,బీజేపీ మండల సోషల్ మీడియా కన్వీనర్ పాకల. మునిందర్,సీనియర్ నాయకులు తుపాకుల.పరుశరామ్, హరిలాల్,యాకయ్య, గంగపురం. బిక్షపతి, శ్రీను,దేవేందర్, రామ్ తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల పట్ల భయాందోళనలు విడాలి

## – ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహణ

**కురవి, మార్చి 24 (మనం న్యూస్) :** పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు అన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆద్వర్యంలో నేరడ కస్తూరి భా గాంధీ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. పదవ తరగతి అనేది విద్యార్థులకు చాలా కీలకం అన్నారు..విద్యార్థులు పదవ తరగతి పరీక్షల విషయంలో భయాందోళనలు వీడి,,నిర్భయంగా పరీక్షలు రాయాలి అన్నారు..ఎస్ఎఫ్ఐ పదవ తరగతి విద్యార్థుల కోసం టాలెంట్ నిర్వహించి ,,,విద్యార్థుల అభివృద్ధి కి కృషి చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షుడు వీరెందర్,జిల్లా నాయకులు రాకేష్,మహేష్,ప్రవీణ్ ,లావణ్య తదితరులు పాల్గొన్నారు

# పిల్లల,గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**– తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య**

**– మడిపల్లి గ్రామంలో ఘనంగా పోషణ పట్వాడ కార్యక్రమం నిర్వహణ**



**తొర్రూరు, మార్చి 24 (మనం న్యూస్)** : చిన్నపిల్లలు మరియు గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. శుక్రవారం తొర్రూరు మండలం మడిపల్లి గ్రామంలో అడిషనల్ సిడిపిఓ ఇందిర అధ్యక్షతన పోషణ పట్వాడా కార్యక్రమం మరియు గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య సర్పంచ్ అంజలి ఐలయ్యతో కలిసి పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చిన్న పిల్లల మరియు గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పోషణ పట్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని దీనిని పేద మధ్యతరగతి ప్రజలు అందరూ తప్పకుండా వినియోగించుకుని ఆరోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త పడాలని కోరారు. అంతేకాకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం దృష్ట్యా చిరుధాన్యాలు మరియు ఆకుకూరలు, పాలు, ఇతర పౌష్టిక ఆహార పదార్థాలు ఎక్కువగా వాడితే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యకరంగా పుడతారని.. రసాయన ఎరువులు అధికంగా వాడి పండించిన ఆహార పదార్థాల కంటే ప్రకృతి సిద్ధంగా పండించిన పంటలను ఎక్కువగా వాడాలని సూచించారు. అంతేకాకుండా మడిపల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్లను ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని ఉప సర్పంచ్ నలుగూరి రామలింగం కోరగా ఎంపీపీ స్పందించి మరో అంగన్వాడి సెంటర్ కూడా మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని మరియు అంగన్వాడీలో భోజనం చేసే అప్పుడు గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని వారు కూర్చోవడానికి 40 కుర్చీలు తన స్వంత ఖర్చులతో ఇప్పిస్తానని తెలిపారు. అడిషనల్ సిడిపిఓ ఇందిరా మరియు సర్పంచ్ అంజలి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మార్చి 1వ తారీకు నుండి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళ మరియు శిశు మాసోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల తల్లిదండ్రులకు మరియు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యకరంగా ఉండటానికి ఆహార నియమాలు కచ్చితంగా పాటించాలని.. చిరుధాన్యాలు ఆకుకూరలు పాలు గుడ్లు ఎక్కువగా వాడాలనే సదుద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వం పోషణ పట్వాడా కార్యక్రమం ద్వారా బాలామృతం, గుడ్లు, పాలు, ఆర్గానిక్ ఆకుకూరలు చిరుధాన్యాలు ఉచితంగా పంపిణీ చేస్తుందని.. ఈ కార్యక్రమాన్ని నిరుపేద గర్భిణీ స్త్రీలు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదనంతరం పిల్లల తల్లిదండ్రులకు మరియు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార ప్యాకెట్లను పంపిణీ చేసి.. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మడిపల్లిలోని అంగన్వాడి సెంటరుకు కేతిరెడ్డి నరసింహారెడ్డి వేయింగ్ మిషన్ బహూకరించారు. అనంతరం ఎంపీపీ చిన్న అంజయ్య, సర్పంచ్ అంజలి, ఉపసర్పంచ్ నలుగూరి రామలింగం మరియు అడిషనల్ సిడిపిఓ ఇందిరలను అంగన్వాడీలు, ఏఎన్ఎంలు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గౌసియా, బిఆర్ఎస్ నాయకులు ఐలయ్య, అంగన్వాడీలు సుజాత, అరుణ, ఉదయశ్రీ, చంద్రకళ, సీత, ఏఎన్ఎంలు శారద, సుభాషిని, ఆశలు, అంగన్వాడీ హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ భగత్ సింగ్ ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

**– పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్**




**కురవి, మార్చి 24 (మనం న్యూస్)** : విప్లవ వీర కిషోరాలు భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ 92వ, వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కురవి మండల బంచరాయితండ లో కామ్రేడ్ భగత్ సింగ్ 92వ, వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో భారీ ప్రదర్శన తీసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ. భారత స్వతంత్ర ఉద్యమంలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన గొప్ప వీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లని అన్నారు. భగత్ సింగ్ తన మిత్రులు కేవలం భారతదేశానికి అధికారం మార్పిడిని కోరుకోలేదని అన్నారు. ఈ దేశంలో ఉన్న కుల, మత, ఆర్థిక, సంస్కృతిక అంతరాలు తొలగి సమసమాజం ఏర్పడాలని కలలుగన్నారు. దానికోసం 23ఏళ్ల ప్రాయంలోనే ఉరి కొయ్యలు ముద్దాడారని అన్నారు. నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదనికి వ్యతిరేకంగా పోరాటం చేసి నిజమైన జాతీయత దేశభక్తిని చాటారన్నారు. నేడు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం భగత్ సింగ్ ఆశయాలకి విరుద్ధంగా పనిచేస్తుందని అన్నారు. దేశంలో మతోన్మాదానికి పాల్పడుతూ తన ఫాసిస్ట్ చర్యలను కొనసాగిస్తుందని అన్నారు. ఒకే మతం ఒకే భాష ఒకే తిండి ఒకే వేషధారణ ఉండాలని మైనార్టీలపై దాడులకు పాల్పడుతుందని అన్నారు. నాడు సామ్రాజవాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులు పోరాటం చేస్తే , నేడు అదే సామ్రాజ్యవాదుల చెప్పుచేతల్లో దేశాన్ని తాకట్టు పెట్టడానికి మోడీ ప్రభుత్వం తన కార్పొరేటీకరణ ప్రైవేటీకరణ విధానాలను తీవ్రం చేసిందన్నారు. భగత్ సింగ్, రాజు గురు , సుఖదేవ్ ల స్ఫూర్తితోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు కొరకు, విద్యా ఉపాధి అవకాశాలపై విద్యార్థులు నిరుద్యోగులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, వినోద్, ఠాగూర్, గణేష్, జైపాల్, శేషు కుమార్, అనిల్, వినోద్, అంజి, చిరు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు వాహనాలను అందించాలి..

**– సిఐటియు మండల కార్యదర్శి కాగితం రాంబాబు**




**మరిపెడ, మార్చి 24 (మనం న్యూస్):** భవన నిర్మాణ కార్మికులకు టూ ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్ ను వెంటనే అందించాలని సిఐటియు మండల కార్యదర్శి కే రాంబాబు అన్నారు. శుక్రవారం మరిపెడ మండల బిల్డింగు ఆధర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం మరిపెడ తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారి డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో భవనం నిర్మాణ రంగంలో కార్మికులుగా పనిచేస్తున్న వారందరికీ టూ వీలర్ మరియు ఫోర్ వీలర్ వాహనాలను అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని కానీ నేటికీ ఆ సమస్య కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రావలసిన కార్మిక ఫండ్ నిధులను కేంద్ర ప్రభుత్వం కోత విధిస్తుందని ఆరోపించారు. కార్మిక సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ తాహాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు వెంకన్న, కోశాధికారి మల్సూర్, కామెండ్ల వెంకన్న, బల్లెం పాపయ్య, ఎడెలి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# మోసగించిన కంపెనీ నుంచి నష్ట పరిహారం ఇప్పించాలని రైతుల వినతి



**తొర్రూరు, మార్చి 24 (మనం న్యూస్)** : మా కంపెనీ విత్తనాలు వాడితే అధిక దిగుబడి వస్తుందని చెప్పి తీరా పంట వేసాక దిగుబడి రాక నష్టపోయామని నరసింహుల పేట మండలానికి చెందిన రైతులు అన్నారు. కంకికి గింజ పట్టని ఆడ మగ మొక్కజొన్న విత్తనాలు తమకు అంటగట్టి మోసగించిన కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం డివిజన్ కేంద్రంలో జిల్లా వినియోగదారుల ఫోరం ఇంచార్జ్ వింజమూరి సుధాకర్ కు బాధిత మొక్కజొన్న రైతులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం..... మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలానికి చెందిన చెన్నూరి నరసింహారెడ్డి, భూక్య సంజీవ, లూనావత్ వెంకన్న, గండి శరత్, భూక్య సూక్య, భూక్య జామ్లాలు హైబ్రిడ్ మొక్కజొన్న పండించేందుకై గతేడాది నవంబర్ లో శేఖర్ కంపెనీకి చెందిన ఆడ మగ మొక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేశారు. నలుగురు రైతులు 16 ఎకరాలకు గాను 144 కిలోల ఆడ మొక్కజొన్న విత్తనాలు, 40 కిలోల మొక్కజొన్న విత్తనాలు మొత్తం కలిపి 184 కిలోల విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేశారు. కంపెనీ ప్రతినిధుల సూచన మేరకు విత్తనాలు విత్తగా సమయం దాటినప్పటికీ కంకికి గింజ పట్టలేదు. కంపెనీ ప్రతినిధులు చూపిన మోసపూరిత హైబ్రిడ్ మొక్కజొన్న ఆశకు ఆ విత్తనాలు నాటితే ఎకరాకు 45 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ఒక క్వింటా దిగుబడి కూడా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 16 ఎకరాల్లో ఈ పంట సాగుపై ఐదుగురు రైతులు రూ. 7,76,000 ఖర్చు చేశారని, మోసపూరిత ఆశ చూపి నకిలీ విత్తనాలు అంటగట్టిన కంపెనీపై చర్యలు తీసుకోవాలని, సాగు ఖర్చులు, పరిహారం కింద రూ.13.50 లక్షలు అందించాలని వారు వినియోగదారుల సమాచార కేంద్రం బాధ్యునికి ఫిర్యాదు చేశారు. కావున తమను మోసగించిన శ్రీకర్ కంపెనీపై చట్టరీత్యా చర్యలు తీసుకొని నష్టపరిహారం అందే విధంగా సహకరించాలని బాధిత రైతులు కోరారు. బాధిత రైతుల నుంచి వివరాలు సేకరించిన జిల్లా వినియోగదారుల కేంద్రం ఇంచార్జ్ వింజమూరి సుధాకర్ శ్రీకర్ కంపెనీకి నోటీసులు పంపి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**మహబూబాబాద్ రూరల్, మార్చి 24 (మనం న్యూస్)** : నెల్లికుదుర్ మండలం లోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన తాళ్ల నరేష్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమా దంలో మరణించగా, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న వీరికి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన 2,00,000 /- (రెండు లక్షల రూపాయల) పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును నెల్లికుదుర్ లో బాధిత కుటుంబ సభ్యులైన తాళ్ల ఉప్పలయ్యకి చెక్కును మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రైతు కో ఆర్డినేటర్ బాలాజీ నాయక్, స్థానిక సర్పంచ్ పరిపాటి రుక్మిణి వెంకట్ రెడ్డి, యాదగిరి రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, భారాస నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం



**మహబూబాబాద్ టౌన్, మార్చి 24 (మనం న్యూస్)** : మహబూబాబాద్ టౌన్ మార్వాడి బజార్ మర్వాడి సత్రంలో శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పురవీధులలో ఊరేగింపు జరిపి 16 రోజుల పాటు పూజలు చేసి శుక్రవారం నాడు కళ్యాణం జరిపించారు. ప్రతి సంవత్సరం ఇలానే పండుగ జరుపుకుంటామనీ మహిళలూ వ్యక్తం చేశారు.

# కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మెన్ గా రవి



**మరిపెడ, మార్చి 24 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మార్కెట్ కమిటీని శుక్రవారం ప్రభుత్వం అధికారికంగా ప్రకటిస్తూ జీవో విడుదల చేసింది. మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గా మరిపెడ మండలం రాంపురం గ్రామానికి చెందిన రాంపెల్లి రవి నియమించినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా రాంపెల్లి రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనని నియమించినందుకు డోర్నకల్ శాసనసభ్యులు డీఎస్ రెడ్యానాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా తన నియామకంలో కృషి చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుకు ధన్యవాదాలు తెలిపారు.

# పల్లెప్రగతి దేశానికే ఆదర్శం

- జాతీయ స్థాయి అవార్డులే నిదర్శనం
- కేసీఆర్ విజన్తో పల్లెలు సస్యశామలం
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ, మార్చి 24 (మనం న్యూస్):** పల్లెప్రగతి అనే కార్యక్రమం లేకపోతే గ్రామాల అభివృద్ధి ఉండేదే కాదని.. కేసీఆర్ మేధస్సు నుంచి పుట్టింది పల్లె ప్రగతి నేడు దేశానికి ఆదర్శమని.. అందుకు తెలంగాణ పంచాయతీలకు వచ్చిన జాతీయ అవార్డులే నిదర్శనమని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుగులోత్ అరుణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జాతీయ ఉత్తమ పంచాయతీ పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మరిపెడ, చిన్నగూడూర్ మండలాల్లోని ఉత్తమ జాతీయ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ కు ఎంపికైన గ్రామపంచాయతీలకు ప్రశంసా పత్రం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన చేస్తూ అభివృద్ధికి బాటలు వేసింది కేసీఆర్ అన్నారు. నేడు రాష్టంలో సమయానికి వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయంటే ప్రధాన కారణం హరితహారమని, హారిత హారంతో ఎటు చూసినా పచ్చదనం ఫరిడవిల్లుతుందన్నారు. ఇన్నేళ్ల తన రాజకీయాల్లో బిఆరెస్ ప్రభుత్వం గ్రామాలకు చేసిన అభివృద్ధి.. గతంలోని మరే ప్రభుత్వాలు చేయలేదని గుర్తుచేశారు. పల్లెల్లో నిర్మించుకున్న వైకుంతదామాలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికలు, కమ్యూనిటీ హాళ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, క్రీడా ప్రాంగణాలు ఇలా ఎన్నో విధాలా గ్రామాలకు మౌళిక వసతుల కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిది అన్నారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధికి నిదర్శనంగానే జాతీయ స్థాయిలో తెలంగాణ గ్రామాలు అవార్డులు అందుకుంటున్నాయన్నారు. గతంలో జాతీయ సంస్థలు ప్రకటించిన 20 ఉత్తమ గ్రామపంచాయతీలో 19 తెలంగాణకు రావటం తెలంగాణ పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. గత పాలకుల పనితీరు బిఆరెస్ పనితీరు వ్యత్యాసం ప్రజలకు అర్థమైయ్యే విధంగా వివరించాలని ప్రజా ప్రతినిదులకు పిలుపునిచ్చారు. ముడున్నారైళ్లలో కాళేశ్వరం నిర్మించి లక్షల ఎకరాల సాగులోకి తెచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వందే కాదా అని.. గత ఎన్నికల్లో ఇటుకల గడ్డ తండా, భజన తండా, నీలికుర్తి ప్రజలు నీటి కోసం తనని ప్రశ్నించారని.. ఆనాడు ఇచ్చిన మాట మేరకు కేసీఆర్ దయతో కాళేశ్వరం జలాలు తెచ్చి నేడు అన్ని గ్రామాల్లో పచ్చని మాగాణిగా మార్చానన్నారు. నల్లాల వద్ద బిందెలతో కొట్టుకునే రోజులను కనుమరుగు చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నల్ల నీరు అందిస్తున్న ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. న్యాయంగా బిఆరెస్ ప్రభుత్వం నుంచి లబ్ది పొందిన వారు ఓట్లేస్తే రాష్టంలో ప్రతిపక్షానికి డిపాజిట్లు దక్కవన్నారు.

నియోజవర్గంలో ఇప్పటివరకు రైతుబంధు 73వేల మంది లబ్ధిదారులు పొందారని, 3వేల కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, 3500 మందికి రైతు బీమా, ఆసరా పింఛన్ 45వేలు ఎన్నో విధాలుగా ప్రజలకు అందించమన్నారు. ఇక డబుల్ ఇళ్లు 1500 పూర్తి కాగా మిగతావి 900 నిర్మాణంలో ఉన్నాయని, ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఓటు వేస్తే బంపర్ మెజారిటీ బీఆర్ఎస్ కు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, చిన్నగూడూర్ ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, ఇన్చార్జి డీపీవో, మరిపెడ ఎంపీడీవో కేలోత్ ధన్సింగ్, ఎంపీవో పూర్ణచందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన కాయకల్ప ప్రత్యేక బృందం

**గార్ల, మార్చి 24 (మనం న్యూస్) :** నేషనల్ హెల్త్ మిషన్ గైడ్ లైన్స్ ( జాతీయ ఆరోగ్య మిషన్)నియమనియమావలికి అనుసరించి కాయకల్ప వైద్యుల ప్రత్యేక బృందం సభ్యులు డాక్టర్ శైలజ, డాక్టర్ రమ్యా,ఇన్ఫెక్షన్ కంట్రోల్ అధికారులు గార్ల మండల ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. గత రెండు నెలల క్రితం రాష్ట్ర స్థాయిలో జరిగిన 300 ప్రభుత్వ ఆసుపత్రుల ఇంటర్నల్ అసెస్మెంట్ లో గార్ల మండల ఆసుపత్రి సెలెక్ట్ అవ్వడం వల్ల , తదుపరి పర్యవేక్షణలో భాగంగా శుక్రవారంనాడు ఎక్స్టర్నల్ అసెస్మెంట్ కొరకు కాయకల్ప ప్రత్యేక వైద్యాధికారుల బృందం గార్ల మండల ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించడం జరిగిందని సూపరిండెంట్ డాక్టర్ రాజేష్ తెలిపారు.ఆసుపత్రి వైద్యులు డా, హనుమంతు, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి పూర్తి పర్యవేక్షణలో భాగంగా ఆసుపత్రి బిల్డింగ్ నిర్మాణం, పరిమితులు, వేస్టేజ్ కంట్రోల్, ఇన్ఫెక్షన్ కంట్రోల్, అంటు వ్యాధుల నివారణ, ఆసుపత్రి పరిశుభ్రత, ఆపరేషన్ థియేటర్ , ప్రసవ గదులు, కాసువాల్టీ మైంటెనేస్ , ఆసుపత్రి పచ్చదనం పరిశుభ్రత, సిబ్బంది కొరత , రోజు రోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్య, అందుతున్నా వైద్య సదుపాయాలు, నాణ్యత ప్రమాణాలపై నేషనల్ హెల్త్ మిషన్ గైడ్ లైన్స్ నియమావళి ప్రకారం గార్ల మండల ప్రభుత్వ ఆసుపత్రికి పరివెక్షించటం జరిగిందని ఆయన పేర్కొన్నారు.అనంతరం కాయకల్ప ప్రత్యేక బృందం మాట్లడుతూ ఆసుపత్రిలో పేదలకు అందుతున్న వైద్య సదుపాయాలు మరియు నాణ్యత అందుబాటులో ఏటువంటి కొరత రాకూడదని, ఆసుపత్రి సిబ్బందినీ ఉద్దేశించి ఆసుపత్రి పరిశుభ్రత పరిరక్షణ అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు నివారణ, సిబ్బంది విదుల పట్ల అవగాహణ కల్పించారు.ఆసుపత్రి బిల్డింగ్ నిర్మాణం, పరిశుభ్రత సిబ్బంది పనితనం పట్ల కాయకల్ప ప్రత్యేక బృందం సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, డాక్టర్ హనుమంతు, డాక్టర్ జ్యోతి, ఆసుపత్రి సిబ్బంది రమా, జ్యోతి ,ప్రవీణ ,సరిత, నాగమణి, స్రవంతి, సతీష్, రవి ,వినోద్, మల్సూర్, ఉషారాణి, విలియం, ఉమా, వీరేందర్, దేవరాజ్ ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పూర్తయిన పట్టాలను పంపిణీ చేస్తాం...: కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, మార్చి 24 (మనం ప్రతినిధి):** ప్రభుత్వ ఉత్తర్వులు 58, 59 క్రింద పూర్తయిన పట్టాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు. శుక్రవారం ఐ డి ఓ సి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.కంటి వెలుగు ఆరోగ్య మహిళ 58, 59 ప్రభుత్వ నిబంధనలు, పోడు హక్కు పత్రాలు, ప్రమాద సంఘటనలు జరగకుండా పాటించవలసిన నిబంధనలు, అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకొనబోయే చర్యలు ప్రభుత్వ కార్యాలయాలని ఒకే చోట ఐడిఓసి లోకి తరలింపుకు చర్యలు వైకుంఠధామాలు సోషల్ ఆడిటర్ అభ్యంతరాలు తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఇంటర్ ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణ ప్లాంటేషన్ నర్సరీల నిర్వహణ తదితర అంశాలపై చీఫ్ సెక్రటరీ ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్లతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 58 59 ప్రభుత్వ నిబంధన కింద పట్టాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు అలాగే పోడు హక్కు పత్రాల పరిశీలన వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలియజేశారు కంటి వెలుగు విజయవంతంగా కొనసాగుతుందని ఇంటర్ పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని వైకుంఠధామాలు తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అటవీశాఖ అధికారి రవి కిరణ్ అదనపు కలెక్టర్ లు అభిలాష అభినవ్, డేవిడ్ మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు కొమరయ్య రమేష్ డి ఆర్ డి ఓ సన్యాసయ్యా వైద్య శాఖ అధికారి హరీష్ రాజు, విద్యాధికారి రామారావు పంచాయతీ అధికారి ధన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాలు అందరికి అవసరం

- డీఎస్ఆర్ జెండాల తండా సర్పంచ్ భూక్య రమా రెడ్యానాయక్

**మరిపెడ, మార్చి 24 (మనం న్యూస్):** సంపూర్ణ ఆరోగ్యంలో చిరుధాన్యాల పాత్ర అత్యంత కీలకమని, చిరుధాన్యాలు అందరికి అత్యంత ఆవశ్యకమని, ముఖ్యంగా చిన్న పిల్లలు, గర్భిణులు, మహిళలు చిరుధాన్యలు అధికంగా తీసుకోవాలని సర్పంచ్ భూక్య రమా రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని డిఎస్ఆర్ జెండాల తండా గ్రామ పంచాయితీ పరిధిలోని అముదాలగడ్డ తండా అంగన్వాడి కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మానుకోట మహిళా, శిశు మాసోత్సవాలు, అంతర్జాతీయ చిరు ధ్యాన్యాల సంవత్సర కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రనూ రెడ్యానాయక్ మాట్లాడుతూ ఆహారంలో చిరు ధాన్యాలు అయిన కొర్రలు, సజ్జలు, జొన్నలు, సామలు,రాగులు తదితర వాటి వాడకం పెంచాలని, చిరు ధాన్యాల వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. సంపూర్ణ పౌష్టికాహార ఆరోగ్య రక్షణ ఇవ్వగల సామర్థ్యం చిరు ధాన్యాలకు ఉన్నాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు చిరు ధాన్యాల భోజనం తీసుకుంటే.. వారిలో పెరుగుదల,ఆరోగ్యం బాగుంటుందన్నారు. దీనితో పాటు పాలు, గుడ్లు, తాజా, ఆకు కూరలు తదితర వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద కూడా చిరు ధాన్యాలతో వంటలు చేసుకొని తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ రమాదేవి, సుజాత, నీల బువ్వ, కార్యదర్శి యాకూబ్ పాషా,పాఠశాల హెచ్ఎం సిద్ధారెడ్డి, టీచర్ నరేష్, బిఆర్ఎస్ నాయకులు భూక్య రెడ్యానాయక్, తండావాసులు బాదావత్ బుజ్జి, సంధ్య, బాదావత్ పంతులు, లచ్చు, బానోతు సంధ్య, పాల్గొన్నారు.

## మిల్లత్ టాలెంట్ సెర్చ్ ' టెస్టు'కు ముస్లిం విద్యార్థులుదరఖాస్తు చేసుకోండి

-మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 24 (మనంప్రతినిధి):** పేద ముస్లిం విద్యార్థులు జాతీయస్థాయిలో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తయారు అవ్వాలంటే ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాస్తున్న ముస్లిం విద్యార్థులు 'మిల్లత్ టాలెంట్ సెర్చ్ పరీక్ష' 2023కు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ టాలెంట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి హైదరాబాద్, బెంగళూరు లలో ఎంఎఫ్ఈఆర్ డీ చెందిన విద్యాసంస్థలలో డే- స్కాలర్ లేదా రెసిడెన్షియల్ విధానంలో ఇంటర్ మీడియట్ తో పాటు, ఐఐటి, జేఈఈ, నీట్ 2025 లో జరిగే జాతీయస్థాయిలో జరిగే పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. దీనితోపాటు ఇంటర్మీడియట్ చదువుతున్న కాలంలో ప్రతి విద్యార్థికి 5 లక్షల రూపాయల ఉపకార వేతనం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఏప్రిల్ 26 తేదీ న ఖమ్మంలోని జమ్మిబండ రోడ్డు నందు గల డైమండ్ స్కూల్ నందు టాలెంట్ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 8520860785 సంప్రదించవలసినదిగా కోరారు.